# తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 266 | ఆగస్టు 01, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ నూతన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, త్రివిధ దళాలల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు హర్కార వేణుగోపాల్ రావు, ఇతర ఉన్నతాధికారులు

## చీల్చిచెండాడుతా' అన్న కేసీఆర్‌కు

# స్ట్రాంగ్ ఆన్సర్ ఇచ్చిన సీఎం..



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరుగుతోంది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (%దీ=ా జష్ట్రఅవట ఖజ=%) చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. "ఎన్నికల్కెపోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా" అంటూ సీఎం సెటైర్ విసిరారు.

అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. "పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు" అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు

### మేమేమీ మీలాగా చెప్పలేదు...

బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్ట్‌కు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చేబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు.

యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు , ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేల ఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితమవుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

### భవిష్యత్ నగరంగా ముచ్చర్ల...

సికింద్రాబాద్, హైదారాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడించారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు



# జీవిత, వైద్య బీమాపై

## జిఎస్‌టి ఉపసంహరించండి: గడ్కరీ

న్యూ డిల్లీ జూలై 31: జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై విధించిన 18 శాతం గూడ్సు అండ్ సర్వీసెస్ ట్యాక్స్(జిఎస్‌టి)ని ఉపసంహరించాలని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. ఇన్సూరెన్స్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం నాగపూర్ విభాగం తనకు సమర్పించిన విజ్ఞాపనకు సంబంధించి గడ్కరీ ఆర్థిక మంత్రికి రాసిన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జిఎస్‌టి విధించడం అస్థిర జీవితంపై పన్ను విధించడమేనని గడ్కరీ పేర్కొన్నారు. తన కుటుంబ భద్రత కోసం అస్తిరమైన జీవితానికి బీమా కల్పించుకునే వ్యక్తి కట్టే ప్రీమియంలపై జిఎస్‌టి విధించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. జీవిత బీమా, వైద్య బీమా ప్రీమియంలపై విధించిన 18 శాతం జిఎస్‌టిని ఉపసంహరించాలని ఆయన తన లేఖలో ఆర్థిక మంత్రిని కోరారు. వైద్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టి విధించడం వల్ల ఆ రంగానికి చెందిన వ్యాపార అభివృద్ధికి అవరోధం కాగలదని ఆయన పేర్కొన్నారు.

# యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్‌గా ప్రీతీ సూదన్



న్యూ డిల్లీ జూలై 31: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్‌సి) చైర్‌పర్సన్‌గా కేంద్ర ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి ప్రీతీ సూదన్‌ను కేంద్రం బుధవారం నియమించింది. ఈ నెల మొదట్లో యుపిఎస్‌సి చైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ప్రస్తుతం యుపిఎస్‌సి సభ్యురాలిగా ఉన్న ప్రీతి సూదన్ గురువారం చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు.యుపిఎస్‌సి చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదన్ నియామకాన్ని రాష్ట్రపతి ఆమోదించినట్లు ఒక అధికారి ప్రకటన తెలిపింది. ఆమె 2025 ఏప్రిల్ 29 వరకు ఈ పదవిలో కొనసాగతారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 1993 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన ప్రీతి సూదన్ వివిధ హోదాలలో పనిచేశారు. కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిగా 2020 జులై వరకు మూడేళ్ల పాటు ఆమె పనిచేశారు. సోని రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు.

# కేజ్రీవాల్, సిసోడియా, కవితల కస్టడీ ఆగస్టు 13 వరకు పొడిగింపు



న్యూ డిల్లీ జూలై 31 : ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయామూర్తి కావేరీ బవేజా ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు.

ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

# పార్టీలు మారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

## -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ : పార్టీలు మారి, పరువు తీసి మొత్తం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇంకా ఆవేదన చెందుతున్నాం బాధపడుతున్నాం అంటే ఎట్లా అధ్యక్ష అని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఏ మొహం పెట్టుకొని ఇంకా మాట్లాడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రా రెడ్డి గారిని 2004 ముందు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి రాగా ఆమెకు మంత్రి పదవిని ఇచ్చారు. 2009లో మళ్లీ టికెట్ ఇచ్చి మంచి పోర్ట్ పోలియోతో మంత్రిగా గౌరవించారు. దశాబ్ద కాలం పాటు అత్యంత ముఖ్యమైన మంత్రి పదవులు వారు అనుభవించారు. 2014లో కూడా వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. అదృష్టమో దురదృష్టమో 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. ఆ సమయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పెద్ద హృదయంతో నన్ను ప్రతిపక్ష నేతగా నిర్ణయించింది. ఒక దళితుడిని ప్రతిపక్ష నేతగా ఈ రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ చేయలేదు.. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ చేసి అక్కడ కూర్చోబెట్టింది. దశాబ్ద కాలం మంత్రి పదవులు అనుభవించిన సబితా ఇంద్రా రెడ్డి గారు నా వెనుక ఉండి నన్ను ఎల్ఓపిగా నిలబెట్టాల్సింది పోయి .

. అధికారం కోసం పార్టీ మారారు. అప్పుడు నాతో సహా పలువురు నాయకులు వారి ఇంటికి వెళ్లి పోవద్దు అమ్మ అని అడిగాం. మీరు పోతే ఎల్ఓపి హోదా పోతుంది కాంగ్రెస్ పార్టీ పరువు పోతుంది కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించారు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారు పార్టీ మీకు ఏం తక్కువ చేసింది కావాలంటే భవిష్యత్తులో ఇంకా చేస్తుంది మీ అబ్బాయికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చింది ఆలోచన చేయండి అని పదే పదే బతిమిలాడితే ఒక్కసారి అయినా ఆలోచన చేశారా.. ఏం ఆలోచన చేశారు నీ అధికారం కోసం మీ స్వార్థం కోసం నాకు ఎల్ఓపి లేకుండా చేయడం కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇవాళ మీరు ఆందోళన చెందుతున్నారు ఆవేదన చెందుతున్నారంటే అర్థం లేదు.. ఆవేదన చెందాల్సింది ఆందోళన చెందాల్సింది ఎవరు అధ్యక్ష..అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ పూర్తి, తుది విడత షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ : తెలంగాణ ఈఏపీసెట్ 2024 ఇంజినీరింగ్ కోర్సుల్లో రెండో విడత కౌన్సెలింగ్ పూర్తైంది. ఈ మేరకు విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసింది ఉన్నత విద్యామండలి. రెండో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు వివరాలను ఈఏపీసెట్ వెబ్ సైట్ https://tgeapcet.nic.in/default.aspx లో విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. రెండో విడతకు ఎంపికైన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ కు ఆగస్టు 1, 2వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో మొత్తంగా 86,509 సీట్లు ఉన్నాయి. రెండు విడతల కౌన్సెలింగ్ లో 81,490 సీట్లు భర్తీ అయ్యాయని అధికారులు తెలిపారు. ఇంకా 5019 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మిగిలిన సీట్లకు చివరి విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్ సీట్లు పొందిన విద్యార్థులు చివరి విడత కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాతే ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాలని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. అలాగే తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ను ప్రకటించింది.

### తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్

రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు, హెల్ప్ లైన్ సెంటర్ స్లాట్ బుక్కింగ్, మొదటి రెండో విడత కౌన్సెలింగ్ కు హాజరు కాని విద్యార్థుల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ – ఆగస్టు 8, 2024తుది విడత కౌన్సెలింగ్ సర్టిఫికేట్ల వెరిఫికేషన్(ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నవారు) –ఆగస్టు 9, 2024వెబ్ ఆప్షన్లు ఎంపిక –ఆగస్టు 9, 10 తేదీల్లోవెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ – ఆగస్టు 10 , 2024తాత్కాలికంగా సీట్లు కేటాయింపు – ఆగస్టు 13, 2024ట్యూషన్ ఫీజు చెల్లింపు, వెబ్ సైట్ ద్వారా స్వయంగా రిపోర్టింగ్ – ఆగస్టు 13 నుంచి 15 వరకుకాలేజీల్లో రిపోర్టింగ్(కాలేజీ లేదా బ్రాంచ్ మార్పుకునేందుకు) – ఆగస్టు 16 నుంచి 17 వరకుకాలేజీల వారీగా విద్యార్థుల వివరాలు ప్రకటన – ఆగస్టు 17ఏపీ ఈఏపీసెట్ తుది విడత కౌన్సెలింగ్ పూర్తిఆంధ్రప్రదేశ్ ఈఏపీ సెట్ 2024 తుది విడత కౌన్సిలింగ్ ప్రక్రియ ముగిసింది. తుది విడత కౌన్సిలింగ్‌లో 17,575మంది సీట్లు దక్కించుకున్నారు. కౌన్సిలింగ్ పూర్తై తర్వాత తర్వాత దాదాపు 19వేల సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. మొత్తం అన్ని కాలేజీల్లో కలిపి 18,951 ఖాళీలు ఉండిపోయాయి. వీటిని స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసుకునే అవకాశం కల్పిస్తారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

**– ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి**



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 31 : మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన బండారుపల్లి శ్రీనివాసులు బుధవారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి అధ్యక్షతన, శ్రీనివాసులు దంపతులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, ఎంఎన్ఓ మహతిలక్ష్మి, బెజ్జంకి బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు హాజరైనారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో విలువైనదని, ఎంతోమంది విద్యార్థులను ఎత్తైన శిఖరాలకు పంపించిన ఘనత ఉపాధ్యాయులదేనని అన్నారు. శ్రీనివాసులు వ్యాయామ ఉపాధ్యాయుడి గా చాలామంది విద్యార్థుల శారీరక దృఢత్వానికి, క్రీడాకారులుగా ఎదగడానికి కృషి చేశారన్నారు. పాఠశాలకు ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ను అందజేస్తానని హామీ ఇచ్చారు. సన్మాన గ్రహీత శ్రీనివాసులు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపి, పాఠశాలకు తన గుర్తింపుగా జిరాక్స్ ప్రింటర్ ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రజనీష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పనికి మాలిన మాటలు ఉపసంహరించుకోవాలి...

**– సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న డిమాండ్...**

తెలంగాణ కెరటం జులై 31 కాగజ్ నగర్ : మంగళవారం అసెంబ్లీ వేదికగా సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం సమస్యలు పరిస్కరించక పోతే మహారాష్ట్ర లో కలుపాలనడం సరికాదు. పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ గా నగేష్ ని గెలిపిస్తే జోడెడ్ల లాగా పనిచేసి నియోజక వర్గ అభివృద్ధికి రోజుకు 100 కోట్ల చొప్పున 1825 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పి, అసెంబ్లీలో మాట్లాడుతూ మహారాష్ట్రలో కలుపాలనడం విడ్డూరంగా వుంది. నిధుల సాదనకు ప్రతిపక్ష ఎంఎల్ఏ లు అసెంబ్లీ వేదికగా పోరాడాలి, అవసరమైతే అసెంబ్లీ లో నిరసన తెలుపాలి, నిరాహార దీక్ష చేయాలి కానీ మరో రాష్ట్రం లో కలుపాలనడం సరికాదు. కావున తన మాటలు వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రాజన్న డిమాండ్ చేసారు.




## గవర్నర్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 31 తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా పదవి బాధ్యతలు చేపట్టనున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారానికి బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు హాజరయ్యారు. ఆయన వెంట రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ తో కలిసి ప్రమాణ స్వీకార మార్చుడానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రదీప్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జిష్ణు దేవ్ వర్మ..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేసిన శ్రీ జిష్ణు దేవ్ వర్మ కి అభినందనలు తెలిపారు....

# మాజీ మంత్రి సబితక్క పై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సమంజసం కాదు

**– మాజీ ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్**

తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 31 : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో బుధవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలు సరికాదని, ఒక మహిళా ఎమ్మెల్యే పట్ల దురుసుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని, తనను నమ్మవద్దని కేటీఆర్ కు చెప్పడం, తన అవివేకానికి నిదర్శనమని, రేవంత్ రెడ్డిని ఒక అక్కగా ఆనాడు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించి, పార్టీలో ఎదుగుతావని, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కూడా అవుతావని చెప్పినటువంటి సబితక్క పై ఎందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, సాటి మహిళ అని కూడా గౌరవించకుండా మంత్రి సీతక్క కూడా ముఖ్యమంత్రి వ్యాఖ్యలను సమర్థించడం తగదని ఆమె పేర్కొన్నారు.



# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 31: మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట ఎస్ ఐ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌర హక్కులు వాటిని కాపాడి ప్రతి పౌరుడికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. న్యాయం ధర్మం స్వేచ్ఛ అవకాశాలను అభ్యున్నతి కేవలం కొంతమందికే వర్తించకుండా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం హక్కులను రూపొందించి పొందుపరిచిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో కుల వివక్షత, అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి గ్రామాలలో అవలంబించరాదని వాటి నిర్మూలనపై గ్రామ ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ పాతూరి రాజు మాదిగ, మండల ఆర్ఐ. రాజు, పంచాయతీ సెక్రటరీ మౌనిక, గ్రామ మాజీ సర్పంచ్ రాణమ్మ భూమలింగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# షీటీం తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు భరోసా

**– జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**






తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 31: మెదక్ జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు,భరోసా ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి, మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలి. షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ https://qr.tspolice.gov.in మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మెదక్ షీటీమ్స్ జులై నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 6 గురికి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 4 రిని, మెదక్ సబ్ డివిజన్ లో 8 మంది మొత్తం 12 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.హాట్స్పాట్ 115 షీ టీమ్స్ బృందాలు 135 సార్లు హాట్స్పాట్ సందర్శించి 37 అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది. మెదక్ జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్ల వారీగా షీ టీమ్స్ మెదక్ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మెదక్ డివిజన్ షీ టీమ్స్ (58) హాట్స్పాట్, (83) సార్లు సందర్శించడం జరిగింది. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. 04 కి కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగింది. తూప్రాన్ డివిజన్ షీ టీమ్స్ (57) హాట్స్పాట్, (52) సార్లు సందర్శించడం జరిగింది, ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. 02 కి కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో,బస్ స్టాండ్ లలో, సినిమా హాల్ లు, స్కూల్స్, కళాశాలలు,ఇతర ముఖ్యమైన,రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా https://qr.tspolice.gov.in అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టవేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆలొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయుదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, 6303923823 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08452-223533, లకు ఫోన్ చేసినచో మరియు ( షీ టీమ్ మెదక్ జిల్లా ఫేస్ బుక్, మెయిల్ sheteammedakdistrict@gmail.com ), (ట్విట్టర్,ఏMsheteam ) పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్ళల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుంది. షీటీమ్ సిబ్బంది లక్ష్మి ఏఎస్ఐ, రుక్సానా ఏ ఎస్ ఐ , కానిస్టేబుళ్లు ప్రమీల, విజయ్,స్వరూప,శ్రీనివాస్ లు వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది.

## సిర్గాపూర్ మండల ప్రతి గ్రామం లో సీసీ కెమెరాలు పెట్టుకోవాలి




తెలంగాణ కెరటం: సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 31 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మీ సిర్గాపూర్ మండల్ లో గల గ్రామంలో దొంగతనాలు గానీ,అసాంఘిక కార్యకలాపాలకు, ఆకతాయిలకు గానీ మరియు ఇతర నేరాలను నిరోధించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయి, ఒక కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానం,కావున ప్రతి గ్రామంలో దాత లు అందరూ ముందుకు వచ్చి సీసీ కెమేరాలు పెట్టుకోవాలని కోరుతున్నాం,అలాగే ప్రతి ఇంటిలో గానీ, షాప్స్ లలో, హెూటల్స్ ,డాబా లలో గానీ కెమెరాలు పెట్టుకోవాలి నేరాలు జరుగకుండా మరియు జరిగిన వెంటనే తెలియడానికి ఉపయోగపడుతుంది. కావున ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ఎస్ ఐ డి వెంకట్ రెడ్డి తెలిపారు

## మెదక్ జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు.

**– జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (ఆగస్ట్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు.కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

## లయన్ బాబురావు ఇంటర్నేషనల్ డైరెక్టర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు అన్నదానం చేశారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: లయన్ బాబూరావు ఇంటర్నేషనల్ డైరెక్టర్ 68వ జన్మదినం సంధ్భంగా బుధవారం సాయంత్రం 7గంటలకు 60మంది విద్యార్థులకు ఆవాస కేంద్రం లోనీ అనాథ,పెద పిల్లలకు అన్నదాన కార్యక్రమం ను నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దేమే యాదగిరి,కోశాధికారి వంగరీ కైలాస్,సభ్యులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ముద్దుబిడ్డ కీర్తి శేషులు డాకురి జోగినాథ్ ముదిరాజ్ కి 5వ శ్రద్ధాంజలి.

**– నర్సింగ్ సాయిబాబా ముదిరాజ్ జోగిపేట.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: జోగిపేట ముదిరాజ్ సంఘం తరపున కుటుంబ సభ్యులకు భగవంతుడు మనొధైర్యన్ని ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నానుము. కీ శే. డాకురి జోగినాథ్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 5 సంవత్సరాలు పరిపాలించారు. ప్రతి వార్డు లో సీసీ రోడ్లు వేసి జోగిపేట పట్టణ ప్రజల మన్ననలుసంపాదించుకున్నారు. ఎల్లవేళలా మాముదిరాజ్ కుల భందవుల గుండెల్లో ఉంటాడని ఈ సందర్భంగా జోగిపేట ముదిరాజ్ సంఘం సభ్యులు డాకురి జోగినాథ్ కి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. కి శె. డాకురి జోగినాథ్ గారి అడుగు జాడల్లో ఉంటూ పెద్ద కుమారుడు శంకర్ ముదిరాజ్ తండ్రి పేరు నిలపెడుతున్నడు. శంకర్ ముదిరాజ్ ప్రజల అభిమానాలు ఎల్లవేళలా మీకు ఉంటాయనికోరుకుంటున్నాము.

## నూతన బేకారి ని ప్రారంభించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ కెరటం: నాగలగిద్ద నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 31 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గొల్ల హనుమంత్ నగల్గిద్ద గ్రామంలో ని తన యొక్క నూతన బేకరీ ని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది డీసీసీ ప్రధాన కార్యదర్శి గారు రెబ్బెన్ కత్తిరించి బేకరీ ని ఆరంభించారు

నూతన వ్యాపారానికి గాను పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గొల్ల హనుమంత్ ని అభినందించారు కార్యక్రమంలో నాయకులు పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి ,మాజీ సర్పంచ్ సంజు పటేల్,గుండె రావు పాటిల్,ఈశ్వరప్ప,అశోక్ రావు శివాజీ రావు,మల్హర్ ఆకాష్, వెంకట్, రాజు, సురేష్, సంజు పాటిల్, మల్లేష్ యాదవ్ ,నర్సాగౌండ ,మనిక్ గౌండ గార్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఎక్సలెన్స్ గ్లోబల్ ఐకాన్ అవార్డును అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి

**– ఇన్ ఫెర్టిలిటీ, ఆంఢ్రాలజీలో విశేష సేవలకు దక్కిన గౌరవం**





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,30 : అన్వి ఇన్ ఫెర్టిలిటీ, ఆంఢ్రాలజీ ఆస్పత్రి నిర్వాహకులు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ హేమ రెడ్డి (నిత్యసాయి హాస్పిటల్, మెట్ పల్లి) ఎక్సలెన్స్ గ్లోబల్ ఐకాన్ సెకండ్ ఎడిషన్ అవార్డు అందుకున్నారు. 2024 సంవత్సరంలో ఇన్ ఫెర్టిలిటీ, ఆంఢ్రాలజీ విభాగాల్లో విశేష సేవలు అందించినందుకు గాను దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ హేమ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఇన్ ఫెర్టిలిటీ, ఆంఢ్రాలజీ విభాగాల్లో విశిష్టమైన సేవలను అందిస్తున్నారు. ఎంతోమంది ప్రజల సంతాన ఉత్పత్తి సమస్యలను పరిష్కరిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించారు. వారి సేవలను గుర్తించిన గ్లోబల్ ఐకాన్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ హేమ రెడ్డిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇన్ ఫెర్టిలిటీ, ఆంఢ్రాలజీ విభాగాల్లో విషశ ప్రతిభ కనబరిచి అవార్డును అందుకున్న గైనకాలజిస్ట్ డాక్టర్ హేమరెడ్డిని పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద విద్యార్థిని కి ఆర్థిక సహాయం అందజేత




తెలంగాణ కెరటం మర్కూక్ మండల ప్రతినిధి జూలై 31: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ లో 2023 24 విద్యా సంవత్సరము లో పదవ తరగతి పూర్తి చేసుకుని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మెదక్ పాలిటెక్నిక్ లో సివిల్ ఇంజినీరింగ్ లో(మొదటి సంవత్సరం) సీటు పొందిన నిరుపేద విద్యార్థిని కే.అంజలి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతన్న విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తమవంతుగా ఆ అమ్మాయికి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి కాలేజీలో చేరడానికి సహాయం చేశారు.ఈ సందర్భంగా అమ్మాయి తల్లిదండ్రులు కర్రోల్ల బిక్షపతి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మాయి కే.అంజలి మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేస్తానని సంతోషంతో తెలియజేసింది.విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ అమ్మాయి కే.అంజలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,తాను కూడా అమ్మాయికి అండగా నిలిచి సహాయం చేస్తానని తెలిపారు.అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి.భుజాత,సిహెచ్ నరహరి ప్రసాద్, సిహెచ్ రమేష్ , పి.పద్మా రెడ్డి, ఏ.నాగేశ్వరరావు ,ఆర్.శ్రీనివాసరావు, లయన్ ఏం రమణారావు, యు. గణేష్, ఎం.సిద్దయ్య, ఫౌజియా, మాధవి మేడ, పి.బుచ్చయ్య, మునీర్, శ్రీలత, సిఆర్పి నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన జి లావణ్య, ఎస్.భ్రమరాం,కూడా ఆర్థిక సహాయం అందించారు.వారికి కూడా అమ్మాయి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 31 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.వాటిలో ఎం. బాలకృష్ణ 12వేల రూపాయలు,దానమైన.ముత్తమ్మ 19 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా తాజా మాజీ సర్పంచ్ పి.తిరుమల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు క్రాంతి కుమార్,గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.బాలకృష్ణ నాయకులు నాగరాజు,లక్ష్మణ్,పరశురాములు,డేగల స్వామి,మంగి కిషన్,రాజయ్య,నవీన్,తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పుగుత్తులను తొలగించండి

**– మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 31: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివర్ వెంకటపూర్ గ్రామాల్లోని రైతు అశోక్ ఆయిల్ పామ్ తోటను మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి మరియు ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్ సందర్శించడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రస్తుతం మర్కుక్ మండలంలోని ఆయిల్ ఫామ్ తోటలు గుత్తులు వేసే దశలో ఉన్నాయని తెలియజేశారు.ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను (అబీలేషన్) తీయుట పై రైతుల అవగాహన కల్పించారు. సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తాయని,ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయని,తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే,తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలని,ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు.రైతులు నీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.ములుగు ఆయిల్ పామ్ చెట్టు ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో,మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ మెకానిక్ లకు బిఎస్ 6 సర్టిఫికెట్ అందజేత



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 31: సిద్దిపేట జిల్లాలో టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ వారు గతంలో బిఎస్ సిక్స్ ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తడిసిన వెంకటరెడ్డి మాట్లాడుతూ కాలంలో బీఎస్ సిక్స్ ట్రైనింగ్ చాలా అవసరమని అన్నారు.అనంతరం ట్రైనింగ్ పూర్తి చేసిన మెకానిక్ లకు క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ,క్యాస్ట్రాల్ ఆయిల్ వారు సర్టిఫికెట్ అందజేశారు.సర్టిఫికెట్ అందుకున్న వారు మర్కుక్ మండల మెకానిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,కోశాధికారి శ్రీరామ్ నరేష్,మెకానిక్ లు దుబ్బాక సురేష్,బచ్చలి ఆనంద్,మెరుపు సిద్ధార్థ,వరిగంటి నరేష్ లు ఉన్నారు.

## రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ లను కాలనీ సమస్యపై స్పందించి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31: కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మరోసారి పరిశీలించారు.ఇటీవల జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

కాలనీ ల్లో చేపట్టాల్సిన పనుల గురించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్నా వారిని అడిగి తెలుసుకున్నారు. కాగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కారం చేసి మరోసారి వచ్చి పరిశీలించారు.డబుల్ బెడ్ రూమ్ రోడ్డు కు మొరం వేసి, మురికి కాలువలు క్లినింగ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ ద్రుష్టికి తీసుక రాగా సానుకూలంగా స్పందించారు.

రేపు జిల్లా కలెక్టర్ ద్రుష్టికి తిసుకెళ్లి లబ్ధిదారులకు పట్టాలు అందించేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెత్తను రోడ్డు పై వేయవద్దని కాలనీ వాసులకు కోరారు.ఈ కార్యక్రమంలోని,మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్, జహీరా బేగం యామిన్, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, తేజపు మానస ప్రస

# భావితరాలను దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటాలి

- నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి
- నేటి మొక్కలే రేపటి వృక్షాలులి
- సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యం
- కమిషనరేట్ కార్యాలయ ఆవరణ పెరేడ్ గ్రౌండ్ లో వన మహోత్సవ లో భాగంగా మొక్కలు నాటిన పోలీస్ కమిషనర్లి
- డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది, పరిశుభ్రత, పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు చాలా ముఖ్యం అందులో భాగంగా ఈరోజు కమిషనరేట్ కార్యాలయం పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి (800) మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటి సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పచ్చతనముతో ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి, ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, హుస్నాబాద్ ఎసిపి సతీష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యాదమ్మ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు ఇన్స్పెక్టర్లు, సీఐలు కమిషనర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండించిన నారాయణఖేడ్ ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ యూనియన్



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 31 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామానికి చెందిన బంజే నగేష్ అనే ఫోటోగ్రాఫర్ పై పెళ్లి ఫోటోలు తీసిన డబ్బులు అడిగినందుకు ఈనెల 29వ తేదీన దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు, ఈ నేపథ్యంలో నారాయణఖేడ్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ యూనియన్ బాధ్యులు బుధవారం మధ్యాహ్నం ఆయనను పరామర్శించి అనంతరం కల్హేర్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ అంజయ్యకు దాడికి పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకొని ఫోటోగ్రాఫర్ కు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా యూనియన్ బాధ్యులు మాట్లాడుతూ పెళ్లిలో చిరకాలంగా జ్ఞాపకాలుగా మిగిలి ఉండే ఫోటోలను తీసే ఫోటోగ్రాఫర్లను డబ్బుల విషయంలో దాడులు చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులను శిక్షించాలని లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కాశీనాథ్ స్వామి, సభ్యులు అంజి, సుధాకర్, జగన్,భూమేష్, వీరేశం, అంజి, సాయి, దిగంబర్, గోపాల్, దత్తు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుదవారం వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా,చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు,ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడుతొలగించాలన్నారువారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్నిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 31 కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిల్లర్గి గ్రామానికి చెందిన పేద విద్యార్థి గంగామణి పదవ తరగతి పరీక్షలో 9.8 గ్రేడు సాధించి, బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించారు. గంగామణి ఆర్థిక పరిస్థితిని గమనించి పిట్లం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బుధవారం నాడు ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, ప్రముఖ వ్యాపారవేత్త కొంతం రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో ప్రమోషన్లు పొందిన టీచర్ల సమావేశానికి ఏర్పాటు చేయాలి.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం మ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బుదవారం విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆగస్టు రెండవ తేదీన మధ్యాహ్నం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారని, జిల్లాలో ప్రమోషన్లు పొందిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసే సమావేశానికి హాజరవడం కోసం ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. జిల్లాలో పాఠశాల విద్య శాఖలో 640 మంది,సోషల్ వెల్ఫేర్ లో 13 మంది,ట్రైబల్ వెల్ఫేర్ లో 43 మంది,మైనార్టీ వెల్ఫేర్ లో 03,బీసీ వెల్ఫేర్ లో 33 మంది మొత్తం 732 మందికి టీచర్లకు ప్రమోషన్స్ వచ్చాయన్నారు. జిల్లాలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని,వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని, హైదరాబాద్ కు తరలి వెళ్లేఉపాధ్యాయులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని,ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన పాయింట్ల వద్ద ఉదయం 8:30 వరకు ఉండాలని,9 గంటల నుంచి బస్సులు బయలుదేరాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఆర్టీసీ అధికారులు,గురుకుల సొసైటీల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ ఇయర్లీ కేసులపై కమిషనరేట్ లో సమీక్ష సమావేశం

- అర్థ సంవత్సర కాలంలో పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి, సిఐలను, ఎస్ఐలను ఆరా.
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి
- పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుదారునితో సంబంధిత ఎస్సై తప్పకుండా మాట్లాడి సమస్య తెలుసుకొని పరిష్కరించాలి
- తరచుగా నేరాలు చేసే నేరస్తులపై తప్పకుండా షీట్స్ ఓపెన్ చేయాలి
- దొంగతనాల కేసులను అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలి
- డయల్ 100 కాల్ కు వెంటనే స్పందించాలి
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ






తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న దొంగతనాల కేసులను సీరియస్ గా తీసుకొని టెక్నాలజీ మరియు అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ పై దృష్టి సారించాలి, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుదారునితో సంబంధిత ఎస్సై తప్పకుండా మాట్లాడి సమస్య తెలుసుకొని పరిష్కరించాలనీ. తరచుగా నేరాలు చేసే నేరస్తులపై తప్పకుండా షీట్స్ ఓపెన్ చేయాలి. టెంపుల్ దొంగతనాలలో నేరస్తులను పట్టుకోవడానికి అన్ని కోణాలలో పరిశోధన చేయాలి. బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలనీ, ప్రివెన్షన్ ఆఫ్ క్రైమ్ పై దృష్టి సారించాలి, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలను పట్టణాలను సందర్శించి వారి సమస్యలు పరిష్కరించాలి మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ (ఎన్ బి డబ్ల్యూ ఎస్) ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీలను ఏర్పాటు చేసి రెండు మూడు నెలలకు ఒకసారి శాంతి సమావేశాలు నిర్వహించాలనీ. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలనీ. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులపై సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి త్వరగా రిపోర్ట్ పంపించాలనీ. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి ఎలాంటి అలసత్వం వహించకుండా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలనీ. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలనీ. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలనీ. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలు జరగకుండా ప్రో యాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలనీ, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలి. ప్రతి అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలనీ తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, సతీష్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు/ సీఐలు/ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పోయిన ఫోన్ లను అప్పగించిన ఇన్స్పెక్టర్

- సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్లో తదితర ప్రాంతాల్లో పోయిన 10 సెల్ ఫోన్లు
- సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అందచేత
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి, ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఈ అవకాశం సెల్ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. సెల్ఫోన్ అప్పగించిన తర్వాత బాధితులు పోయిందనుకున్న ఫోన్ దొరికినందుకు ఆనందం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుంది.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో బుదవారం జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులందరికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రుణమాఫీ పథకం అమలుజరుగుతుందని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా కలిగించారు. సాంకేతిక ,ఇతర కారణాలవల్ల రుణమాఫీ జరగానీ వారు స్థానిక అధికారులను కలసి ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక రుణమాఫీ పథకం రెండు దఫాలుగా ఇప్పటికే అమలైందని రుణమాఫీ పథకం వల్ల జిల్లా రైతులు చాలా ఆనందంగా ఉన్నారన్నారు.

ర్యాలమడుగు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ పారిశుద్ధ కార్యక్రమాలను, అంగన్వాడి కేంద్రంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ,గ్రామస్తులు, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

- రోడ్డు ప్రమాదాల నివారణ అక్రమ రవాణా మరియు వాహనాల తనిఖీ
- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 59 నమోదు
- వితౌట్ నెంబర్ ప్లేట్ 14 కేసులు నమోదు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందనీ. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 59 నమోదు చేయడం జరిగిందనీ, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై 14 కేసులు నమోదు చేయడం జరిగిందనీ. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు.

తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.
వాహన తనిఖీలలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియమాలు పాటించక పోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు

**– రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి**
**– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,31 : ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, పోలీస్ శాఖ ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజలు కుడా భాగస్వామ్యం అయితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, డేంజరస్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ చేయడం, లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ప్రారంభించి, ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఈ విభాగం పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ విభాగం అధికారులు నివేధిక అందజేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) ను పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణపై దృష్టి సారిస్తునామని అన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఎస్ఐలు తిరుపతి, సుదీర్ రావు, ట్రాఫిక్ ఎస్ఐలు రామచంద్రం, మల్లేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాల తనిఖీ

**– ప్రభుత్వ వాహనాలు యొక్క కండిషన్ గురించి కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో తనిఖీ**
**– ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా పోలీస్ అధికారుల పోలీస్ వాహనాలను కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్ యంటిఓ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఏఆర్ హెడ్ క్వార్టర్. మెకానిక్ సహాయంతో ప్రభుత్వ వాహనాలు బొలెరో, ఇన్నోవా, ఇన్నోవా క్రిష్ట వాహనాల యొక్క కండిషన్ గురించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ డ్రైవర్ ప్రతిరోజు వాహనం యొక్క కండిషన్ గురించి తెలుసుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు, మరియు వాటర్, ఆయిల్ బ్యాటరీ యొక్క కండిషన్ గమనించాలని తెలిపారు. డ్రైవర్స్ కు వాహనం యొక్క మేకనిజమ్ తప్పకుండా తెలిసి ఉండాలనీ. డైలీ చాట్ మెంటెనెన్స్ చేయలనీ, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండ పాటించాలనీ, డైవర్స్ డ్రైవింగ్ రాష్ గా చేయకూడదనీ, డ్రైవింగ్ వలన ఎదుటివారికి ఇబ్బంది కలుగకుండా డ్రైవింగ్ చేయాలనీ, ఎక్కడ పడితే అక్కడ పోలీస్ సైరన్ మరియు హారన్ వేయవద్దనీ, ప్రతి రోజు మీరు నడిపే వాహనాలను గమనించాలి, వాహనం లో ఎదైనా డిఫల్ట్ వుంటే వెంటనే మీ యొక్క అధికారులకు తెలిపి వెంటనే సరిచేసుకోవాలనీ, కారణం లేని మరణం అంటే ఒక ఆక్సిడెంట్ మాత్రమే, మీ యొక్క కుటుంబాలు మీపై అదారపడి వున్నాయి దానిని దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు, నక్షత్ర అకారములో టైర్లు మార్పు చేస్తూ ఉండాలని తెలిపారు, వాహనాలుకు అమర్చిన రాపిడ్ కాప్ ఆత్యాదునిక టెక్నాలజీ గురించి ఏ విధముగా పనిచేస్తుంది అడిగి తెలుసుకున్నారు, మనం చేస్తున్న పనికి విలువ పెంచాలని తెలిపారు, ఎదైనా వాహనముకు సైడు ఇచ్చే టప్పుడు తీసుకొనేటప్పుడు తప్పనిసరిగా సైడ్ ఇండికేటర్ వేయవలెననీ, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాలనీ, నిర్లక్ష్యం పనికి రాదు, జాగ్రత్తగా వాహనాలు నడుపవలేను, రాత్రులందు లైట్స్ డిమ్ డిప్పర్ తప్పని సరిగా కొట్టవలేను, కొట్టనియెడల ఎదురుగావచ్చే వాహనముకు రోడ్డు కనిపించక ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందనీ, మలుపు తిరుగునపుడు అగిచూచి నిదానంగా తిరగవలెను లేనిచో ప్రమాదములు జరిగే అవకాశం ఉంది, ముందు పోతున్న వాహనముకు పోటి పడి మీ వాహనము వేగాన్ని పెంచి ఓవర్ టేక్ చేసి ప్రమాదానికి గురికావద్దనీ, పరిసరాలకు అనుగుణంగా వాహన వేగాన్ని తగ్గిస్తూ నడపవలెననీ,శిక్షణ ద్వారానే వృత్తి నైపుణ్యాన్ని సాధించగమని తెలిపినారు. విది నిర్వహణలో ఉన్నపుడు పోలీస్ ఇమేజ్ ని పెంచేలా అందరి మన్ననలు అందుకోవాలని అన్నారు, సమయపాలన పాటించాలని అన్నారు.ఎలాంటి డ్యూటీ అయినా బాధ్యతగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఎంటీవో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వాహనాల డ్రైవర్లు, యంటి సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సదాశివ నగర్ యూనియన్ బ్యాంకు లో రైతులకు తప్పని తిప్పలు

**– రుణమాఫీ అయిన డబ్బులు ఇంకా పడకపోవడంతో రైతులు ఆగ్రహం.**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ యూనియన్ బ్యాంకులో రైతులకు కష్టాలు తప్పడం లేదు రుణమాఫీ అయిందని బ్యాంకుకు వెళితే రుణమాఫీ ఇంకా కాలేదని రుణమాఫీ అయిన వాళ్ళ డబ్బులు ఇంతవరకు పడడం లేదని రైతులు బ్యాంక్ అధికారుల పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ అయిన డబ్బులు వెంటనే వారి ఖాతాలో జమ అవుతాయని చెప్పిన సీఎం ఉపముఖ్యమంత్రి మాటలు వ్యర్థమే అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రుణమాఫీ లిస్ట్ రావడంతో బ్యాంక్ అధికారులను సంప్రదించగా ఇంకా మీ అకౌంట్లో డబ్బులు పడలేదని వారు సమాధానం చెప్పడం గమనార్హం. కానీ బ్యాంకా అధికారులపై రైతుల ఆధ్వర్యంలో బ్యాంకుల చుట్టూ రైతులను తిప్పుకోవడం పట్ల రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ అయినా గాని డబ్బులు అకౌంట్లో పడకపోవడం పట్ల రైతులు నిరాశ చెంది వెనుకకు వెళ్ళిపోతున్నారు.

# పోయిన ఫోన్ ను తిరిగి అప్పగించిన ఎస్ ఐ సిర్గాపూర్




తెలంగాణ కెరటం: సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 31 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ మండల్ లో గల నేనావత్ పండరి తండ్రి సుఖ్య నాయక్ విలేజ్ లొంక తండా సిర్గాపూర్ వ్యక్తి 15 డేస్ బ్యాక్ తన ఫోన్ పోయినది, వెంటనే సెయిర్ పోర్టల్ లో అప్లై చేయగా ఈ అతని ఫోన్ ను అవతల వ్యక్తి ఫోన్ ఆన్ చేయడం తో ఫోన్ ను ట్రేస్ చేసి పండరి కి అప్పజెప్పడం జరిగింది. బిల్ గానీ, బాక్స్ గానీ లేకుండా అమ్ముతున్నారు అంటే అది దొంగ ఫోన్ అని గుర్తు పెట్టుకోవాలి మరియు అట్టి ఫోన్స్ లను ఎవరైనా తీసుకొన్న వెంటనే దొరికిపోతారు జాగ్రత్త ! ఎవరైనా ఫోన్ పోతే వెంటనే కొత్త సిం తీసుకొని,మీ సేవ లో అప్లై చేసిన రీసెప్ట్ నెంబర్ తో సెయిర్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలి నేనావత్ పండరి ఫోను తిరిగి సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ డి వెంకట్ రెడ్డి ఫోన్ అందించడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతును రాజు చేసే ప్రభుత్వం బొడ్ల బాలరాజ్



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 31 కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతును రాజును చేసే ప్రభుత్వమని జుకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బొడ్ల బాలరాజు బుధవారం నాడు అన్నారు. ఆయన తెలంగాణ కెరటం ప్రతినిధితో మాట్లాడుతూ మాట ఇచ్చాం మాట నెరవేర్చామని , మొదటి విడత లక్ష రూపాయల లోను రుణమాఫీని రైతులకు చేశామని, ఇప్పుడు 1,50,000 రూపాయలు రుణమాఫీని రైతులకు చేసినామని అని ఆయన అన్నారు. రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు జుక్కల్ నియోజకవర్గం రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ధ్యేయమని ఆయన అన్నారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 31 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ శంకరంపేట్ (ఏ ) మండలం జమ్మికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి గారి బావ వెంకట్ రెడ్డి కూతురి సారీ ఫంక్షన్ ఐడిపిల్ హైదరాబాదులోని ఓ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం వారు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాణిక్ రెడ్డి, అమర్, రవి, పద్మారావు, గోవర్ధన్, బ్రహ్మయ్య, సంగారెడ్డి, రామ్ రెడ్డి, దుర్గా రెడ్డి తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల.

**రామాయంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు నారాయణ.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: రుణమాఫీ 2024 లో భాగంగా రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదలలో భాగంగా రామయంపేట మండల వ్యాప్తంగా 1109 మంది రైతులకు 11.04 కోట్ల రుణమాఫీ జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ మాట్లాడుతూ రామయంపేట మండల వ్యాప్తంగా రుణమాఫీ 2024 సంబంధించి మొదటి విడతలో 2615 మంది రైతులకు 13.61 కోట్ల రుణమాఫీ నిధులు విడుదల కాబడినవి మొత్తంగా మొదటి విడత,రెండు విడత కలిపి ఇప్పటివరకు రామయంపేట మండల వ్యాప్తంగా 3,724 మంది రైతులకు 24.65 కోట్ల రుణమాఫీ నిధులు వివిధ బ్యాంకులకు విడుదల చేయడం జరిగింది అదేవిధంగా వివిధ సాంకేతిక కారణాల చేత రుణమాఫీ రానటువంటి రైతులు తమ ఫిర్యాదులను గాని సందేహాలను గాని మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి తమ ఆధార్ కార్డు వివరాలు అందజేసినట్లయితే రుణమాఫీ యొక్క స్థితిని తెలుసుకోవచ్చు. రైతులు రుణమాఫీ సంబంధించిన సందేహాల నివృత్తి కోసం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. బుధవారంమండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ పరిశీలించడం జరిగింది. రైతు నుండి అందినటువంటి ఫిర్యాదులను గాని సందేహాలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వైభవంగా బోనాల పండుగ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,31 : కోరుట్ల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం బోనాల వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితిగా జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ పాల్గొని స్వయంగా బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు చెదలు సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. సంఘ సభ్యులు, పట్టణ ప్రముఖులు అందరు కలిసి ఊరేగింపుగా బయల్దేరి బోనం సమర్పించి అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బండారి శంకర్, కోరుట్ల సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, సంఘ గౌరవ అధ్యక్షులు కసుల గంగ రెడ్డి, అధ్యక్షులు నీలి శ్రీనివాస్, సంఘ కార్యదర్శి అమరేందర్, కిరణ్, రాజలింగం శ్రీధర్, రాజేష్, కౌన్సిలర్ తిరుమల గంగాధర్, పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, నర్సయ్య, భూమయ్య, రమేష్, సత్యనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి

**– మండల వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణువర్ధన్**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 31 మండలంలోని రైతులందరు రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలని మర్కుక్ మండల ఏఈఓ విష్ణువర్ధన్ అన్నారు.బుధవారం సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.విష్ణువర్ధన్ మాట్లాడుతూ రైతులు రైతు బీమా పత్రాలను అందజేసి రైతు బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.ఆగస్టు 4 వరకు రైతు బీమా పత్రాలు స్వీకరించడం జరుగుతుందని,ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు మరణానంతరం నామినీకి ఐదు లక్షలు రూపాయలు వచ్చే బృహత్తర పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భక్తి భావం పెంపొందించు కోవాలి

**– మాజీ ప్రజాప్రతినిధులు రాజిరెడ్డి,లక్ష్మయ్యలు**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 31 దోమ.. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షుడు కె రాజిరెడ్డి మాజీ జెడ్పీటీసీ బోయిని లక్ష్మయ్య లు పేర్కొన్నారు బుదవారం దోమ మండలం లింగన్ పల్లి గ్రామ శివారులో నూతన పోచమ్మ ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా లింగన్ పల్లి గ్రామ పెద్దలు నిర్వాహకులు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా హెూమాలు ప్రత్యేక పూజలు పురోహితులు శేషాద్రి రావ్ చేసి విగ్రహ ప్రతిష్టాపన జరిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏరోల్ల గోపాల్ మైస వెంకటయ్య కొండని నర్సింలు మోగులయ్య రాములు నాగని హన్మయ్య పిట్ల నర్సింలు అంజనేలు బోయిని బుచ్చయ్య వెంకటయ్య విగ్రహ దాత నర్సింలు నరేష్ మిగతా పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొని బోనాలు సమర్పించారు...

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా పుట్ట కనకయ్య



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి/కొమురవెల్లి జులై 31: మండలంలోని తపాస్ పల్లి గ్రామానికి చెందిన పుట్ట కనకయ్య ను బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా,మండల కేంద్రానికి చెందిన పబ్బోజు రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా బుధవారం నియామకం అయ్యారు. సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ గెలుపే లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని తోకల ఉమా రాణి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంతో మరింత బాధ్యత పెరిగిందని కనకయ్య, రాజు అన్నారు. పార్టీ కోసం తమ శక్తివంచనగా కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన పార్టీ నాయుకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా డీ డబ్ల్యూ ఓ బ్రహ్మాజీ.

**– ప్రపంచ తల్లి పాల వారోత్సవం: ఆగస్టు 1 నుండి 7, 2024 వరకు.**

**– మెదక్ జిల్లా డీ డబ్ల్యూ ఓ బ్రహ్మాజీ.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: ఈ సంవత్సరం ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సంవత్సరపు థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం (రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆస్పత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దాం). ఈ సందర్భంగా మాతృ పాల యొక్క ప్రాముఖ్యతను, లాభాలను, ప్రతి స్త్రీకి ప్రసవం సమయంలో మద్దతు అవసరమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం. ప్రపంచ తల్లి పాల వారోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం అని నిర్ణయించబడింది. తల్లిపాల వారోత్సవాల లక్ష్యాలు. ఆరోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు గురించి ఉన్న అంతరాలను ఆటంకాలను తెలియజేయడం ఈ అంతరాలను,ఆటంకాలను నివారించడానికి సాధనాలు మరియు వనరులను పంచుకోవడం. తల్లులు మరియు శిశువులలో తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం, ఆరోగ్య నిపుణులతో చర్చించడం. చర్చించిన ఆలోచనలను నమోదు చేయడం, వాటిని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్లు, హెల్త్ కేర్ ప్రొవైడర్లు, విధాన రూపకర్తలతో పంచుకోవడం. **కార్యక్రమాలు:** జిల్లా,మండల, గ్రామ స్థాయిలలో వివిధ కార్యక్రమాలను చేయడం– ఐసిడిఎస్ సెక్టార్ సమావేశాలు ర్వహించడం. ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే మహిళలందరికీ తల్లిపాలను ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయడం, ఇబ్బందులను, అంతరాలను నివారించడం. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ల ఉమ్మడి గృహ సందర్శననిర్వహించడం. గ్రామస్థాయిలో విహెచ్ ఎస్ ఎన్ డి కార్యక్రమాలను నిర్వహించడం. పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ చేయడం.

హాస్పిటల్ సందర్శనలు చేయడం– మూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించడం. గ్రామస్థాయిలో అన్నప్రాసన పై సి బి ఈ లను నిర్వహించడం. గృహ సందర్శనలు చేయడం. స్వయం సహాయక బృందాలతో సమావేశాలు నిర్వహించడం. ఇట్టి కార్యక్రమాలలో పుట్టిన వెంటనే పాపకు ముర్రుపాలను అందించడం, వాటిప్రాముఖ్యతను తెలియజేయడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించేలా చూడడం, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. డి డబ్ల్యు ఓ బ్రహ్మాజీ తెలిపారు.

# పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్నా విద్యుత్ అధికారులు



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి,జూలై31: మెట్ పల్లి మండలం, ఆత్మకూర్ గ్రామంలో పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్నా విద్యుత్ అధికారులు,ప్రమాదాలకు గురికాకుండా కరెంటు స్టార్ట్ డబ్బాలు ఇనుప డబ్బాలు కాకుండా ఫైబర్ డబ్బాలు అమర్చుకోవలసిందిగా అలాగే మన ఇంటి ఆవరణలో జి వాయిర్ లు కట్ట కూడదు,అని వీటితో పాటు మోటార్లకు కెపాసిటర్లు మార్చుకోవాల్సిందిగా రైతులను అధికారులు కోరడం జరిగింది. రైతులు మాట్లాడుతూ మా గ్రామానికి విద్యుత్ సంబంధిత అధికారులు గత సంవత్సరంలో కోటి 25 లక్షల మంజూరు కాగా, ఆ నిధులతో,ఊరిలో కరెంటు సమస్య ఏక్కడ ఉన్న తక్షణమే స్పందించి రైతులకు సహకరించడం తో పాటు పనులు చేయించడం జరిగింది అని రైతులు ఎన్ని బోర్లు వేసుకున్న సరైన నీళ్లు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న వరద కాలువ నుండి మాకు డి టి ఆర్ లు పెట్టుకునేందుకు అధికారులను మరియు ప్రభుత్వాన్ని రైతులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ తిరుపతి, ఏడి మనోహర్, విద్యుత్ సిబ్బంది నవీన్, అజయ్, అట్లాగే గ్రామ రైతులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు “”నేరెళ్ల శ్రీనివాస్ “”పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో నీటి కోసం బోర్ వేయించిన ఎమ్మెల్యే.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 31): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మరియు కళాశాలలో నీటి కొరత ఏర్పడడంతో స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నిధుల నుంచి పాఠశాలలో బుధవారం బోరును వేయించారు. స పాఠశాల మరియు కళాశాలలో గత పది సంవత్సరాలుగా నీటి కొరతతో బాలికలు ఇబ్బందులు పడుతున్నాడంతో చూడలేక నల్లమల డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాఠశాలలో బోర్ వేపియడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీవో జెట్టి రాఘవులు,



పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లలిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకటరెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ నిర్వహించిన ఇంపాక్ట్ సంస్థ







తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 31 కామారెడ్డి జిల్లా పిట్లం మండలంమద్దెల చెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నాడుఇంపాక్ట్ సంస్థ వారు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్త గా పాల్గొన్నమహేందర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఎలా వుండాలి, సమాజం లో ఎలా మెసులుకోవాలి, చదువు పై ఆసక్తి, లక్ష్యం ఎలా ఏర్పరుకోవాలి , దాని కోసం ఎలా కష్ట పడి , ఇష్టం తో చదవాలి.. ఎలాంటి అభిరుచులు అలవరచుకోవాలి మొదలైన విషయాల పై పిల్లలకి మంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు సుంక్యా, సిబ్బంది మధు సుదన్, అరుణ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు. వక్త గారి సందేశం విన్న పిల్లలు ఎంతో స్ఫూర్తి నీ పొందాము అని సంతోషం వ్యక్తం చేశారు. వక్త గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జులై 31): హైదరాబాద్ చైతన్య కాలేజ్ లో చదువుతున్న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని చెదురుబావి తండాకి చెందిన విద్యార్థిని వేణుశ్రీ మరణించగా బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. అన్ని విధాలుగా పార్టీ తరఫున కుటుంబానికి సహకరిస్తామని తెలిపారు.

# నేడు ట్రైబల్ సంక్షేమ గురుకుల కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్స్


**– కళాశాల ప్రిన్సిపల్ వసుంధర.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎస్టీ కేటగిరీ ఖాళీల భర్తీ కోసం నేడు 1న గురువారం స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 13, బైపీసీ 3 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 2024 పదో తరగతి పాస్ అయినవారు బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు టీసీ,బోనాఫైడ్,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

# బి ఆర్ ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని జూబ్లీ నగర్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు రఘు, సతీమణి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం పట్టణంలోని వారి స్వగృహానికి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారి సతీమణి గువ్వల అమలతో కలిసి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాలుగా కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించి భరోసా ఇచ్చారు.

# గీత కార్మికున్ని పరామర్శించిన టీ పీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ళ



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 31: మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన బొందుగుల శేఖర్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు కాగా విషయం టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి శేఖర్ ను పరామర్శించారు. శేఖర్ కుటుంబానికి అండగా ఉంటానని రాజిరెడ్డి హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శ్రీనివాస్, పులూరీ రాజు,గణేష్, వినోద్, మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి లు ఉన్నారు.

# బేగంపేట పశు వైద్యాధికారి గా డాక్టర్ దినేష్ రెడ్డి




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 31 : మండలంలోని బేగంపేట పశు వైద్య కేంద్రంలో బుధవారం రోజున డాక్టర్ దినేష్ రెడ్డి నూతన పశు వైద్యాధికారి గా బాధ్యతలు చేపట్టారు. ఈయన బోయినపల్లి మండలం గర్షకుర్తి నుండి బేగంపేట కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బేగంపేట్ తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోతిరెడ్డి స్రవంతి మధుసూదన్ రెడ్డి, పలువురు రైతులతో, గ్రామస్థులతో కలిసి అధికారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ వెంగళ కన్నయ్య, శీలం నర్సయ్య, గొడుగు నారాయణ, కొరివి రాజ్ కుమార్, కొరివి శేఖర్, జనగం అంతయ్య, గూడెం గ్రామ రైతులు ప్రభాకర్ రెడ్డి, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రమాదరహిత డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ డి రవి కుమార్

(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జులై 31 : చెంగిచెర్ల: ప్రమాదరహిత డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ డి రవి కుమార్ సూచించారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదాలు చేయకుండా సురక్షి తంగా బస్సు నడిపిన సీనియర్ డ్రైవర్లు ఎం యాదయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు లను ఎంపిక చేసి శాలువలతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా డ్రైవర్ గా కొనసాగుతూ యాక్సిడెంట్ చేయకపోవడం అభినందనీయమన్నారు. ఈ డ్రైవర్లు స్ఫూర్తి ప్రధాతలన్నారు. వారి నుంచి ఇతర డ్రైవర్లు బస్సు ఎలా నడపాలో నేర్చుకోవాలని చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. ప్రతి బస్సు డ్రైవర్ తన వెనుక 50 మంది ప్రయాణికుల ప్రాణాలుంటాయని మరవొద్దన్నారు. బాధ్యత, అప్రమత్తతతో డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ కవిత మాట్లా డుతూ గతేడాది కంటే ఈ ఏడాది ప్రమాదాలు తగ్గా యన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు ప్రయా ణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. దొంగను పట్టి కొట్టేసిన డబ్బులు ఇప్పించిన ఉద్యోగుల సన్మానం. బస్ లో ప్రయాణిస్తున్న ఓ మహిళ బ్యాగ్ నుండి రూ.2 లక్షలు కొట్టేసిన దొంగను చాకచక్యంగా పట్టుకుని డబ్బులను ఇప్పించిన కండక్టర్ రవి, డ్రైవర్ గోపి లను ఈ సందర్భంగా శాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు. సమా వేశంలో అసిస్టెంట్ మేనేజర్లు ఆనందరావు, సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ సత్యన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు.

**– లంబాడ హక్కుల పోరాట సమితి నాయకుడు సురేష్ నాయక్ ఆరోపణ.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 31: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణం పరిధిలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్ట రాజ్యాంగ అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని రామాయంపేట రెండో వార్డు కు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు సురేష్ నాయక్ బుధవారం ఆరోపించారు. రామాయంపేట పట్టణం, మండలంలో, నిజాంపేట మండలంలో సైతం ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ పిల్లల భవిష్యత్తు కు అడ్డు తగులుతున్నారని ఆయన తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు కూలి నాలి చేసి తమ పిల్లలను మంచి చదివించాలని అనుకుంటే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలో బీఈడీ చేసిన టీచర్ సర్టిఫికెట్ పెట్టుకొని డిగ్రీ, ఇంటర్ చదివిన వాళ్లతో పిల్లలకు విద్యను అందిస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. తమ పిల్లలు బాగుపడాలంటే పేరెంట్స్ గ్రూపు అనే ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాంట్లో సమస్యలు తెలిపి విషయాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమం చేస్తానని ఆయన అన్నారు.

# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు.

**– 884.50 అడుగులకు చేరిన వరద నీరు.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల శ్రీశైలం ప్రాజెక్టు జలాశయానికి బుధవారం భారీగా వరద నీరు రావడంతో ఎనిమిది గేట్లను 10 అడుగుల మేర ఎత్తి2,22,768 క్యూసెక్కుల నీటితో శ్రీశైలం కుడి ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలు విద్యుత్ను ఉత్పత్తి చేస్తున్నాయి. డ్యామ్ నుంచి 8 గేట్ల ద్వారా 60,232 క్యూసెక్కులన్నిటిని నాగార్జునసాగర్ కు వదులుతున్నారు. ఇది ఇలా ఉండగా బుధవారం సాయంత్రానికి వరద నీరు తగ్గుముఖం పట్టింది.

# భారతీయ జనతా పార్టీ పరిగి నియోజకవర్గం, చౌడపూర్ మండల

**– అధ్యక్షులు బందయ్య కార్యవర్గ సమావేశంశ నిర్వహించడ జరిగింది .**





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 31 చౌడపురో లొ మండల్ లో కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహూ శ్రీలత గారు.శ్రీ మారుతీ కిరణ్ బూనేటి , బిజెప మండల ఇంచార్జ్ గణపురం వెంకటయ్య , ఈ సందర్భంగా మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం లో రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వ రెడ్డి సహకారంతో చౌడపూర్ మండలం జడ్పిటిసి అదేవిధంగా మండలంలోని అత్యధిక ఎంపీటీసీలను, సర్పంచ్లను, వార్డు నెంబర్లను, కైవసం చేసుకోవాలని పరిగి గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగింది కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు , పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ , బిజెపి సీనియర్ నాయకులు కటంపల్లి అంజయ్య , ఎస్టి మోర్చా అధ్యక్షులు గోవింద్ నాయక్, ఎస్సీ మొర్చ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు. మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు. సీనియర్ నాయకులు మల్లికార్జున్. పురుషోత్తం. జనార్ధన్ . కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాసయ్య .ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశం. ఎస్టి మోర్చా అధ్యక్షుడు పాండు నాయక్. బాల్రాజ్. బూత్ అధ్యక్షులు అశోక్. ఆంజనేయులు. నర్సింలు .నరేష్. మల్లేష్. కృష్ణయ్య .శివకుమార్. కృష్ణ. రాములు .సంతోష్ అనిల్ రవి .జయరాం. పాండురంగ. మహేష్. సురేష్. సాయి బాబా. శివాజీ .వెంకటేష్ . శ్రీనివాసులు. శేఖర్. భూపతి అంజి. అనిల్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

# బడి పిల్లలు కార్యక్రమాలపై ఆసక్తి చూపాలి

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 31: బడి పిల్లలు పాఠశాలలో జరిగే కార్యక్రమాలపై ఆసక్తి చూపాలని మండలంలోని కడవేరుగు గ్రామ పాఠశాల పీజీ హెచ్ ఎం.బల్ల శ్రీనివాస్,శిల్ప కళా రిసోర్స్ పర్సన్ గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ అన్నారు.కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్,బాల సాహిత్య పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ ల గౌరవార్థం బాల సాహిత్య రజతోచ్చావాలలో బాగంగా పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కడవేరుగు పాఠశాలలో అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.వెంకటరమణ గౌరవార్థం పోస్టల్ కవరును కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం, పత్తిపాక వారికి అవార్డు రావడం హర్షనీయమని వారు అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ముప్పై పాఠశాలలను ఎంపిక చేయగా అందులో మన పాఠశాల ఉండడం ఆనందంగా ఉందని వారు అన్నారు.విద్యార్థుల సృజనాత్మాతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, చంద్రశేఖర్రావు,లింగం,కృష్ణమూర్తి, రామకృష్ణ, అరుణ,సాజీదాబేగం లు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

- రేకొండ,నవాబుపేట గ్రామాల్లో ఓపెన్ జిమ్ ల నిర్మాణాల కోసం భూమి పూజ...

–ాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి...



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 31 ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను ప్రభుత్వం నిర్మిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ,నవాబుపేట గ్రామాల్లో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధె లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని 9గ్రామాలకు ఒక్కో గ్రామానికి 5లక్షల రూపాయలను ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు వివరించారు.

అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఓపెన్ జిమ్ లను మంజూరు చేసిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులుధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత,గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబొద్దీన్, మహిళా అధ్యక్షురాలు రొంటాల లావణ్య,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షుడు బోయినీ వేణుగోపాల్,మండల యూత్ నాయకులు గొట్టే రఘుబాబు,వరుకొలు సంతోష్,జిల్లా వికలాంగుల కన్వీనర్ కంది నాగరాజు,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోక్కిన శ్రీనివాన్,వర్ణ కొండారెడ్డి,పరిపాటి జైపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్,పిట్టల వెంకట్రాజం,దొడ్ల రమణ,పిట్టల అంబయ్య, దొడ్ల వెంకటరెడ్డి,గొడిశాల సుభాష్,సిద్ధి రాజ్ కుమార్, దుద్దెల పుష్ప,బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, గ్రామ కో ఆప్షన్ నెంబర్,ఠాగూర్ జితేందర్ సింగ్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్,మాడ శ్రీనివాస్,ఠాగూర్ దిలీప్ సింగ్,పిరాల తిరుపతి, సిద్ది రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యుక్త వయస్సులో ఆకర్షణకు గురికారాదు. కోస్గి సిఐ. దస్రు నాయక్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ క్రైమ్ ప్రతినిధి జులై31 కొడంగల్ నియోజకవర్గం కోస్గి ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై కోస్గి సిఐ దాస్రు నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణకు గురై ప్రేమ వ్యామోహం అంటూ చదువుకు దూరంగా ఉండరాదని చదువుపై శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ వయస్సులో చదువుని నెగ్లెట్ చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని కావున ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖపడతారని తెలిపారు. లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. మంచి ఉద్యోగం సాధిస్తే మీ బంధువులలో, స్నేహితులలో, ఊరిలో మంచి గౌరవం ఉంటుందని ఆయన అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాలేజీలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు కాలేజీలో సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని చాలామంది ఇప్పుడు రీల్స్ చేస్తూ సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని సెల్ ఫోన్ ని కొత్త కొత్త నూతన విషయాలు తెలుసుకోవడానికి, నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి కానీ అనవసరంగా వాటితో గడిపి కాలాని వృధా చేసుకోరాదు అని తెలిపారు. కాలేజీకి వచ్చే వారు చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులే ఉంటారు కావున బాగా చదువుకోవాలని, ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదవీ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. కాలేజీకి వచ్చే విద్యార్థులు బైక్ల పైన చెక్కర్లు కొడుతూ,రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం జరుగుతుంది అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుంది కావున విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈశ్వర్ రెడ్డి, లెక్చరర్స్ రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, పోలీస్ కానిస్టేబుల్స్ అంబయ్య నరసింహులు,రామకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 31 : పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కల్లేపెల్లి కుర్మ సంఘం నాయకులు అన్నారు. బుధవారం రోజున గ్రామంలో కుర్మ సంఘం కులస్థుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనమెత్తుకొని డప్పు చప్పులతో, శివ సత్తుల పూనకాలతో, బైండ్ల, ఒగ్గు వారి ఆట పాటలతో కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని, మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనానికి ఏర్పాటు చేయాలని కోరిన మైపాల్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి31 వికారాబాద్ టౌన్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెనకాల ఉన్నటువంటి ప్రభాకర్ రెడ్డి బిల్డింగ్ కట్టి 100 సంవత్సరాల భవనం శిథిల వ్యవస్థలో ఉంది దాన్ని రిపేర్ చేస్తుండగా స్లాబు విరిగి కూలీలపై పడింది కూలీలను చుట్టుపక్కల వారు వచ్చి స్లాబ్ కింద నుంచి తీసి ఆసుపత్రికి పంపించారు వాళ్లకు మెరుగైన వైద్యం అందించి ఓల్డ్ భవనాన్ని మొత్తం భూత భూస్థాపితం చేసి నిర్మించాలని కోరుతున్నాము ప్రభుత్వ నిబంధనలు అధిక్రమించి రోడ్డుపైన నిర్మాణం చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం వికారాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వానికి కోరుతా ఉంది సిపిఎం జిల్లా కార్యదర్శి వికారాబాద్ ఆర్ మహిపాల్కోరారు...

# అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో అరెస్ట్ అయిన భారతీయ జనతా పార్టీ నాయకులు





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 31 కుల్కచర్ల మండల కేంద్రంలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. సందర్భం :- సివిల్ సప్లై గోధముల్లో పనిచేయుచున్న కార్మికులకు తక్షణమే పర్మినెంట్ చేయాలని అదేవిధంగా ఆశా వర్కర్లకు వాళ్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బయలుదేరుతున్న బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, ఓ బి సి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చెనిమిళ్ళ చంద్ర లింగం, కిసాన్ మోర్చ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏదుల సంతోష్ గౌడ్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, యువ నాయకులు కటికే నవీన్ తదితరులు ఉన్నారు...

# బదిలీ ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పదు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు సిండే



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 31 కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్ర ముఖర్జీ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంత్ సిండే ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ ప్రతి ఒక్క ఉద్యోగులు తప్పదని, ఎక్కడైనా బదిలీ అయిన పని చేసే చోట తోటి ఉద్యోగస్తులను మర్యాదగా చూసుకోవాలని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎన్ రాజు శ్రీహరి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, రైతుబంధు అధ్యక్షులు బసవరాజ్ పటేల్ బొమ్మల లక్ష్మణ్ నారం సంజు చేతన్ లంకల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగి పురపాలక సంఘం రిటర్మెంట్ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు శ్రీ కొప్పుల మహేష్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 31 పరిగి పట్టణ వాస్తవ్యులు రొయ్యల చంద్రకళ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ వాడెన్ పదవి విమరణ సన్మాన వేడుకలు:- మాజీ శాసనసభ్యులు శ్రీ కొప్పుల మహేష్ రెడ్డి రాష్ట్ర నాయకులు శ్రీ కొప్పుల అనిల్ రెడ్డి పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ ఎంపీపీ అరవింద్ రావు పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి మండల అధ్యక్షులు ఆంజనేయులు మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సేవలు అందించిన చంద్రకళ ఆంజనేయులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తను బాధ్యతయుతంగా తన సర్వీస్ ను పూర్తిచేసిన సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో పట్టణ మరియు వివిధ గ్రామాల ప్రజలు బంధువులు తదితరులు పాల్గొన్నారు...

# మానవ అక్రమరవాణా చట్ట రీత్యా నేరం దౌల్తాబాద్ ఎస్సై రవి కుమార్ గౌడ్....

- అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి జులై31 వికారాబాద్ జిల్లా -: మానవ అక్రమ రవాణ చట్టరిత్య నేరమని దౌల్తాబాద్ మండల ఎస్సై రవికుమార్ గౌడ్ అన్నారు. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని గొకఫస్ల బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.....అక్రమ రవాణా అనేది చాలా నేరమని ఎవ్వరూ కూడా ఎవ్వరినీ నమ్మొద్దన్నారు. నమ్మి మోసపోయేవాల్లె ఎక్కువ ఉన్నారని అదికూడా అక్రమ రవాణా గా మారుతుందన్నారు. నమ్మించి బయటికి తీసుకెళ్ళి మోసం చేసి వదిలిపెట్టడం కూడా అక్రమ రవాణ గా పరిగణిస్తారు పేర్కొన్నారు. బ్రతుకుతెరువు కోసం మోసపూరిత మాటలు చెప్పి బయటికి తీసుకెళ్ళి శ్రమ దోపిడీ, శారీరిక దోపిడీ చేయడం అక్రమం అన్నారు. మార్కెట్లో వ్యాపారంలో కొనేవారు. అమ్మేవారు, వస్తువులు వున్నట్లుగానే మానవ అక్రమరవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తులను బెదిరించి పని చేయించడం, బలవంతంగా పని చేయించడం కూడా చట్ట రీత్యా నేరమని సూచించారు. అదే విధంగా అధికారంతో సిబ్బందిని లేదా ఇతరులను అధికారం అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేయటం కూడా చట్టరీత్య మని పేర్కొన్నారు. తోటి సిబ్బందితో లేదా మహిళలతో అసభ్యంగా ప్రవర్తించటం కూడా నెరమన్నారు. అబద్ధాలు చెప్పి మాయ మాటలు చెప్తూ పిల్లలను, మహిళను, వ్యక్తులను అవహరించటం వంటి అంశాలు అక్రమ రవాణా కొరకు ప్రేరేపించటంలో భాగం అవుతుందని ఇది కూడా చట్ట ప్రకారం నేరమని తెలిపారు.


ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసులకు 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. అదే విధంగా గ్రామంలో బాల్య వివాహాలు జరుగుతున్న సంచారాన్ని , బాల కార్మికులుగా పని చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తె వెంటనే 1098 నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంధ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మండల కో ఆర్డినేటర్ వెంకటయ్య, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిళ్లు పంపిణి




తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 31 మండల పరిధిలోని అంగడికిష్టపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బాలకిషన్ కూతురు సుదిక్ష పుట్టినరోజు సందర్భంగా బుధవారం పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు హరిక మాట్లాడుతూ ప్రార్థించే పెదాల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పాఠశాల విద్యార్థుల అవసరాన్ని గ్రహించిన ప్రధానోపాధ్యాయులు తన కూతురు పుట్టిన రోజు వృధా ఖర్చులకు పోకుండా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించి ఉదారత చాటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకిషన్,ఉపాధ్యాయులు చిన్ని కృష్ణ, హారిక,విద్యార్థులు,తదితరులు ఉన్నారు.

# మార్షల్ ఆర్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నితిన్య శ్రీని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఘనంగా సన్మానం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: మార్షల్ ఆర్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నితిన్య శ్రీ ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఘనంగా సన్మానించారు. మెదక్ పట్టణానికి చెందిన నీతన్య శ్రీ మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్స్ సాధించింది. బుధవారం హైదరాబాద్లోని మైనంపల్లి హనుమంతరావు నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాబోవు రోజుల్లో తనకు అండగా ఉంటానని, మైనపల్లి హనుమంతరావు చైతన్య శ్రీ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు, అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో సివిల్ రైట్ డే నిర్వహణ



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 31 కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ గ్రామంలో బుధవారం నాడు సివిల్ రైట్ డే ను నిర్వహించినట్లు పిట్లం పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ లింబాద్రి తెలిపారు. సివిల్ రైట్ డే సందర్భంగా దళితుల హక్కుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల గురించి దళితులకుఏ ఎస్ఐ లింబాద్రి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ గిరిదవర్ కులకర్ణి ,మరియు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి ,ఎంపిటిసి, గ్రామ కుల సంఘాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన.

**– జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**






తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ మాచవరం నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించగా సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్ర బోస్ మెదక్ రూరల్ ఏ ఎస్ ఐ శివకుమార్ మెదక్ జిల్లా కళా బృందం సిబ్బందితో కలిసి నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ డి.ఎస్.పి సుభాష్ చంద్ర బోస్ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగాపెరుగుతున్నాయనిసైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్ర బోస్ మెదక్ రూరల్ ఏ ఎస్ ఐ శివకుమార్ గారు కళా బృందం సిబ్బంది మరియు స్కూల్ యాజమాన్యం 320 విద్యార్థులు హాజరయ్యారు.

# భీంగల్ లో దొంగల బీభత్సం బంగారం వెండి అపహరణ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 31 : నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణానికి చెందిన కొత్త వల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు భీంగల్ మండల ఎస్సై, హరిప్రసాద్ తెలిపారు. గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు భీంగల్ పట్టణానికి చెందిన కొత్త వల్ల శ్రీనివాస్ ఇంట్లోకి రాత్రి దొంగలు చొరబడి బీరువాను పగులగొట్టి, బీరువాలో ఉన్న మూడు తులాల నాలుగు గ్రాముల బంగారం, 45 తులాల వెండి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు బాధితులు కొత్త వల్ల శ్రీనివాస్ భీంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు భీంగల్ మండల ఎస్సై, హరిప్రసాద్ తెలిపారు.

# సైబర్ నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 31 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కేంద్రంలో గల జమ మస్జిద్ వద్ద బాల్కొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలోసైబర్ నేరలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి హెడ్ కానిస్టేబుల్ జయువంతరావు మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్లో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ మాయ మాటలు చెప్పి మీ ఖాతాల నుండి డబ్బులు మాయం చేస్తున్నారని, ఇటువంటి రాంగ్ కాల్స్ వస్తే ఎవరు కూడా లిఫ్ట్ చేయవద్దని హెడ్ కానిస్టేబుల్ విజయవంతరావు అవగాహన కల్పించారు, ఎస్ . బి. ఐ. నంబర్ నుండి ఎక్కువ శాతం ఫోన్లు వస్తున్నాయని, అటువంటి నెంబర్లను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సూచించారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు వేరే ప్రాంతాలకు వెళ్లిన వారిని టార్గెట్ చేస్తూ, వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి మీ కొడుకు గంజాయి లో పట్టుబడ్డడని బెదిరించి, డబ్బులను వసూలు చేస్తున్నారని,అటువంటి ఫోన్లో వచ్చిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని లేదా పోలీసులకు ఫోన్ చేయాలని హెడ్ కానిస్టేబుల్ సూచించారు., గ్రామంలో ఎవరైనా అమాయకంగా గాని, అపరిచిత వ్యక్తులు గాని సంచరిస్తే గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో మసీద్ కాలనీవాసులు, యువకులు, కానిస్టేబుళ్లు సదానంద్, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి విచక్షణ అధికారుల అండదండలతో ప్రజాపాలన పట్టించుకోవడం లేదు.

**– మాజీ మున్సిపల్ చైర్మన్ కొండను సావిత్రి సురేందర్ గౌడ్ ఆరోపణ.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ సావిత్రి సురేందర్ గౌడ్ మెదక్లో మాట్లాడుతూ మెదక్ పట్టణంలోని టౌన్ ప్లానింగ్ అధికారి విచక్షణ రహితంగా అధికారుల అండతో ప్రజా పాలన పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ ని భ్రష్టుపర్తించే విధంగా వ్యవహరిస్తున్నారని 19 వ వార్డు కౌన్సిలర్ బొద్దుల.రుక్మిణి కృష్ణ. ఆరోపించారు అదేవిధంగా కొండాన్ సురేందర్ మాట్లాడుతూ మెదక్ టౌన్ లో ప్రజా పాలన లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చినటువంటి కొందరు నాయకులు ఇంకా టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిస్తున్నట్టు వ్యవహరిస్తున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ కొండను సురేందర్ గౌడ్ ఆరోపించారు. అదేవిధంగా మెదక్ పట్టణంలోని అన్ని వార్డులలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నది కాబట్టి వారికి తెలియజేయగా వారు వారం రోజులు టైం అడిగారని. అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు చెప్పిన కూడా ఇంకా టిఆర్ఎస్ లోనే ఉన్న బ్రహ్మలో ఉన్నారని ఆయన ఆరోపించారు మాది ప్రజా పరిపాలన ప్రభుత్వమని ఎన్నిసార్లు మేము కానీ మా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కానీ చెప్పిన వినకుండా వారి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని ఆయన మెదక్ పట్టణ ప్రజల తరఫున ఆవేదన వ్యక్తం చేశారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అఫ్జల్ మరియు 19 వ వార్డు కౌన్సిలర్ బొద్దులకు కృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొండను సురేందర్ గౌడ్ ఉన్నారు.

# ఫంక్షన్ హాల్ ప్రారంభించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం, నందిగామ మండలం అయ్యప్ప టెంపుల్ దగ్గర శ్రీకాంత్, ప్రశాంత్, ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథి గా పాల్గొని హాల్ ను ప్రారంభోత్సవం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..

# నిత్యవసర సరుకుల సరఫరా కోసం ఆహ్వానం అదనపు కలెక్టర్.


పత్రిక ప్రకటన

తేది:31- 07-2024

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయము, నాగర్ కర్నూల్ యొక్క ఆధ్వర్యములో ఉన్న (20) ప్రీ మెట్రిక్ వసతి గృహాలకు మరియు (8) పోస్టు మెట్రిక్ వసతి గృహాలకు 2024-25 సంవత్సరమునకు గాను నిత్యావసర కిరాణా సరుకులు సరఫరా చేసేందుకు గుర్తింపు పొందిన హోల్ సేల్ కిరాణా దుకాణం నుంచి సీల్డ్ టెండర్స్ కోరబడుచున్నవి. కిరాణా సరుకులు వసతి గృహాల వద్ద సరఫరా చేయవలసి ఉంటుంది. టెండర్ ఫారాలను రూ.2000/- (రెండు వేల రూపాయలు) మాత్రమే చెల్లించి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయము, నాగర్ కర్నూల్ నుండి ఈనెల తేది:07-08-2024 (ప్రభుత్వ సెలవులు మినహాయించి) సాయంత్రం 5.00 గంటల వరకు పొందవచ్చును.నింపిన సీల్డ్ టెండర్ ఫారములు తేది:08-08-2024 నాడు సాయంత్రం 5.00 గంటల వరకు ఈ కార్యాలయంలో సమర్పించవలెను. సీల్డ్ టెండర్ ఫారములను తేది:09-08-2024 నాడు మధ్యాహ్నం 12.00 గంటలకు అడిషనల్ కలెక్టర్ గారి ఆధ్వర్యములో తెరవబడును. EMD., కింద రూ. ఒక లక్ష రూపాయలు చెల్లించవలెను. ఆసక్తి గలవారు టెండర్ ఫారములను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించవలెను. ఇతర వివరములు కొరకు కార్యాలయంలో సంప్రదించగలరు.

తరపున అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ)/
చైర్మన్, జిల్లా పర్చేజ్ కమిటీ
నాగర్ కర్నూలు జిల్లా

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 31): నాగర్ కర్నూల్ జిల్లాలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ ఆధ్వర్యములో ఉన్న (20) ప్రీ మెట్రిక్ వసతి గృహాలకు మరియు (8) పోస్టు మెట్రిక్ వసతి గృహాలకు 2024-25 సంవత్సరమునకు గాను నిత్యవసర కిరాణా సరుకులు సరఫరా చేసేందుకు గుర్తింపు పొందిన పోల్ సిల్ కిరాణా దుకాణం నుంచి సీల్డ్ టెండర్స్ కోరుచున్నట్లు అదనపు కలెక్టర్ రెవిన్యూ జిల్లా పర్చేసింగ్ కమిటీ చైర్మన్ కే. సీతారామారావు బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలు తెలిపారు.కిరాణా సరుకులు వసతి గృహాల వద్ద సరఫరా చేయవలసి ఉంటుందని, టెండర్ పారాలను రూ. 2000/- (రెండు వేల రూపాయలు) మాత్రమే చెల్లించి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయము, నాగర్ కర్నూల్ నుండి ఆగస్టు 1వ తేదీ నుండి ఆగస్టు 7వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) సాయంత్రం 5.00 గంటల వరకు పొందవచ్చునని, నింపిన సిల్డ్ టెండర్ ఫారములు తేది:08-08-2024 నాడు సాయంత్రం 5.00 గంటల వరకు ఈ కార్యాలయంలో సమర్పించవలెను. సీల్డ్ టెండర్ పారములను ఆగస్టు 9వ తేదీ నాడు మధ్యాహ్నం 12.00 గంటలకు కలెక్టరేట్లోని అడిషనల్ కలెక్టర్ గారి ఆధ్వర్యములో తెరవబడును. ఈ ఎండి., కింద రూ. ఒక లక్ష రూపాయలు చెల్లించవలెను. ఆసక్తి గలవారు టెండర్ పారములను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించవలెను. ఇతర వివరములు కొరకు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఆలయంలో కూలర్ల కొనుగోలులో ఏలాంటి అవకతవకలు జరుగలేదు.

**– కొమురవెల్లి ఆలయ ఈవో బాలాజీ**

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 31: కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో గత వేసవిలో కొనుగోలు చేసిన కూలర్ల కొనుగోలులో ఏలాంటి అవకతవకలు జరుగలేదని ఆలయ ఈవో బాలాజీ బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం గ్రామానికి చెందిన కొంత మంది యువకులు కూలర్ల కొనుగోలు చేసిన విషయంలో అవకతవకలు జరిగాయంటూ వినతి పత్రం అందించిన నేపథ్యంలో విచారణ చేపట్టగా ఆలయంలో కొనుగోలు చేసిన కూలర్ల ధరను ఆన్లైన్ లో చూడగా రూ. 12,700 లు ఉందని దుకాణాదారుడు రూ. 12,800 లు ఆలయానికి విక్రయించాడని తెలిపారు. కొంత మంది యువకులు కావలనే ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని వారిపై అవసరమైతే చట్టపరమై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# నిలుపుదల చేసిన రుణమాఫీ పై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి

**– ఆమ్ఆద్మీపార్టీ జిల్లా సీనియర్ నాయకుల డిమాండ్**



తెలంగాణ కెరటం, జులై 31 కాగజ్ నగర్ : రేషన్ కార్డు లేదనే పేరుతో నిలుపు చేసిన రైతుల రుణమాఫీ పై ప్రభుత్వం తక్షణమే ప్రకటనచేయాలని ఆమ్ఆద్మీపార్టీ ఆసిఫాబాద్ జిల్లా సీనియర్ నాయకులు జవిద్ అలీ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు.రుణ మాపి జాబితాను ప్రకటించిన నేపథ్యంలో రేషన్ కార్డులు లేని రైతుల రుణమాఫీ పెండింగ్ లో పెట్టారని,అందువల్ల 1/3 వంతు రైతులు రేషన్ కార్డులు లేక మరికొన్ని కారణాలతో రుణమాఫీ కాక ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఎప్పుడో 15 ఏళ్ళ నాటి రేషన్ కార్డు లో ఉన్న అవిభాజ్య కుటుంబలలోని పిల్లలను ఒకే కుటుంబంగా చూడడం వలన వేరుపడిన అనేక మంది రైతుల కుటుంబాలకు రుణ మాఫీ వర్తింపు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక కౌలు రైతుల గుర్తింపు చర్యలు లేకపోవడం వలన వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రేషన్ కార్డులు లేనివారికి కూడా రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టంగా ప్రకటించిన%శీ%దున, ఇప్పుడు ఇచ్చిన రుణమాఫీ జీఓ లో రేషన్ కార్డులు లేక పోయినా రుణమాఫీ వర్తింప చేసేలా సవరణ చేయాలని డిమాండ్ చేశారు.పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా ఐదు ఎకరాల లోపు రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలని.కనుక ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతుల రుణమాఫీ ఎప్పుడు చేస్తారో స్పష్టంగా ప్రకటించాలని ఆందోళన పడుతున్న రైతులను ఆదుకోవాలని కోరారు.

# డిఈఓను మాతృ సంస్థకు బదిలీ చేయాలి

**– నిరంకుశ వైఖరిపై కలెక్టర్ కు ఎస్టియూ ఫిర్యాదు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,31 : జగిత్యాల జిల్లా విద్యాశాఖాదికారి జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ మొండి వైఖరితో జిల్లాలోని ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతోందని వెంటనే ఆయనను మాతృ సంస్థ డైట్ కు బదిలీ చేయాలని ఎస్టియు జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ శంకర్, భైరం హరికిరణ్ లు బుధవారం జగిత్యాల కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో స్పౌజ్ కేటగిరి లో కొంతమంది ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా తమ స్పౌజ్ స్థానం నుంచి కాకుండా తమకు నచ్చిన స్థానాలకు ఆప్షన్స్ ఇచ్చి పలు అక్రమాలకు పాల్పడ్డారంటూ జూలై 01,న డీఈవో పై ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశామని ఎస్టియు అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. గతంలో డీఈఓపై వివిధ పత్రికలలో వచ్చిన అక్రమాలు, అవినీతిపై విద్యాశాఖేతర ఉన్నత స్థాయి అధికారి చేత పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరామన్నారు. ఒక డైట్ లెక్చరర్ గా ఉండి గత 15 సంవత్సరాలుగా ఎఫ్ఎసి బాధ్యతల పేరుతో డిప్యూటీ ఈవోగా, డీఈవోగా తన మాతృవృత్తికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. జగిత్యాల డీఈవోగా 04 సంవత్సరాల 08 నెలలకు పైగా ఒకే స్థానంలో పనిచేయడం వల్ల ఉపాధ్యాయుల పట్ల నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఓరల్ డిప్యూటేషన్ ల పేరుతో పలువురు ఎంఈవోలు అధికార దుర్వినియోగం చేస్తూ కాంప్లెక్స్, మండలాలు దాటి వారికి నచ్చిన ఉపాధ్యాయులకు పట్టణ ప్రాంతాల్లో డిప్యూటేషన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పదోన్నతుల్లో డీఎస్సీ 1996 చెందిన కొంతమంది ఎస్ జీ టి ఉపాధ్యాయులను కాదని కేవలం ఇద్దరికీ మాత్రమే పదోన్నతులు కల్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. బదిలీలు పదోన్నతుల్లో కిందిస్థాయి వరకు ఉపాధ్యాయులకు సమాచారం చేరవేయడంలో జరిగిన డీఈఓ నిర్లక్ష్యం అలసత్వం తో చాలామంది ఉపాధ్యాయులు నష్టపోయారని అయన నిరంకుశ విధానం ఉపాధ్యాయులకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్నదని అన్నారు. తనకు ఇష్టం వచ్చిన రీతిలో ఉత్తర్వులు విడుదల చేస్తూ తనకు నచ్చిన వారికి ఒకరకంగా నచ్చని వారికి మరో రకంగా వ్యవహరిస్తూ పలు అక్రమాలు పాల్పడుతున్నారని గతంలో డిఇఓ పై గత కలెక్టర్ ఫిర్యాదు చేసినా కూడా ఏలాంటి చర్య తీసుకోనందున నూతనంగా వచ్చిన కలెక్టర్ కు మళ్లీ ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. వెంటనే డీఈఓను తన మాతృ స్థానమైనటువంటి డైట్ కరీంనగర్ కు బదిలీ చేయాలని కలెక్టర్ ను కోరారు.

# పదవి విరమణ సర్వసాధారణం.


**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**




తెలంగాణ కెనటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: వృత్తిగా కాకుండా సేవా భావంతో పశుసంవర్ధక శాఖ అధికారిగా విజయ శేఖర్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత ,అధికారుల మన్ననలు పొందినప్పుడే తను చేసిన ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బుధవారం జులై 31 న ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో సహకరించిన ఉద్యోగులు సంఘాలు రాజకీయ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు , జెడ్పిసి ఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ,జిల్లా అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పిపి న్యాయవాది గంజి సుధాకర్ సన్మానించిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 31): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా నియమింపబడిన గంజి సుధాకర్ ను సన్మానించారు. అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియం నందు మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ ను శాలువాతో సత్కరించారు. అచ్చంపేట కోర్టు నందు ప్రభుత్వ పిపిగా వ్యవహరించేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. 6 నెలలపాటు ప్రభుత్వ పీపీగా పనిచేయనున్నారు. తర్వాత మళ్లీ పుడగించుకునే అవకాశం ఉంటుంది. అనంతరం అడ్వకేట్ సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన సివిల్ కేసులను కోర్టులో వాదించనున్నట్లు తెలిపారు. వాకర్స్ క్లబ్ సభ్యులు సన్మానం చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చందునాయక్, ప్రధాన కార్యదర్శి డిప్యూటీ తాసిల్దార్ రమేష్ నాయక్, కోశాధికారి పిడి నగేష్, విశ్రాంత జిహెచ్ఎం నర్సోజి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు రాములు నాయక్, బిచ్యానాయక్, రూప్ల నాయక్, ఖదీర్, నిరంజన్, భాస్కర్, కిషన్, శివరామకృష్ణ, శ్రీకాంత్, స్వామీ, రామకృష్ణ, వెంకట్, అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల ఆత్మఘోష



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 31 మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో కౌడిపల్లి నుండి వెల్మకన్న, కొటాల, లింగంపల్లి, అందుల పల్లి వైపు వెళ్లే ఆటో యూనియన్ డ్రైవర్లు కౌడిపల్లి మీదుగా అందులపల్లి వరకు వెళ్లే ఆర్టీసీ బస్సును కొంతమంది ప్రయాణికులు ఆటో స్టాండ్ వద్ద బస్సాపి ఎక్కడంతో ఆటో యూనియన్ డ్రైవర్లు అంతా కలిసి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బస్సును ఆపి బస్సు డ్రైవర్ కి ఆటో డ్రైవర్స్ గూడును వెళ్లబోసుకున్నారు. మీరు బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులను మాత్రమే ఎక్కించుకొని వెళ్లాలని ఆటో స్టాండ్ వద్ద ప్రయాణికులు బస్సును ఆపిన మీరు బస్సు ఆపకుండా వెళ్లిపోవాలని బస్సు డ్రైవర్ తో చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఉచిత బస్సులు పెట్టి మేము ఆటో నడుపుతూ జీవనాధారం కొనసాగించే మా బ్రతుకులు ఫైనాన్సో తెచ్చుకున్న మా ఆటో కిస్తీలు కట్టలేక కుటుంబ సభ్యులను పోషించలేక చేసిన అప్పులు తీర్చలేక పోతున్నాం అని తెలియజేశారు. ఇకనైనా ప్రభుత్వం మా ఆటో డ్రైవర్ల వైపు దృష్టి సారించి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఆంజనేయులు గౌడ్, రాజు గౌడ్, గరబోయిన వెంకటి, పిచ్చకుంట్ల సందీప్, బచ్చలి సిద్ధి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ ఇన్చార్జి ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ వలిగొండ అధ్యక్షులు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి జులై 31 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో తెలంగాణ భవన్ ఇన్చార్జి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఎం తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నరసింహ వార్డు సభ్యులు మాసంపల్లి తిరుమలేష్ సల్ల మల్లయ్య ధనిరేకుల లింగయ్య రాంపల్లి శేకర్ మాసంపల్లి కృష్ణ మాసంపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తెలంగాణ కెరటంబాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 31: నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో రైతు రుణమాఫీ రూ.లక్ష యాభై వేల రూపాయలలోపు నేరుగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ టౌన్ ఇంచార్జ్ ముస్కు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని 'ఎస్సి కాలనీ'లో లబ్ధిదారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి రాములు, కొమ్ముల శ్రీనివాస్, ముస్కు ముత్తెన్న, ప్రశాంత్, మల్లారెడ్డి, కట్ట గోపి, సదా, గద్దల గంగాధర్, లాలయ్య, లబ్ధిదారులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 31( లోకంతీరు ) ముప్కాల్ మండల కేంద్రంలో రైతు రుణమాఫీ రూ.లక్ష యాభై వేల రూపాయలలోపు నేరుగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ టౌన్ ఇంచార్జ్ ముస్కు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని 'ఎస్సి కాలనీ'లో లబ్ధిదారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి అట్టి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి రాములు, కొమ్ముల శ్రీనివాస్, ముస్కు ముత్తెన్న, ప్రశాంత్, మల్లారెడ్డి, కట్ట గోపి, సదా, గద్దల గంగాధర్, లాలయ్య, లబ్ధిదారులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో రైతు రుణమాఫీ రూ.లక్ష యాభై వేల రూపాయలలోపు నేరుగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ టౌన్ ఇంచార్జ్ ముస్కు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని 'ఎస్సి కాలనీ'లో లబ్ధిదారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి రాములు, కొమ్ముల శ్రీనివాస్, ముస్కు ముత్తెన్న, ప్రశాంత్, మల్లారెడ్డి, కట్ట గోపి, సదా, గద్దల గంగాధర్, లాలయ్య, లబ్ధిదారులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల వారితో సమీక్ష సమావేశం ఏర్పాటు

**– జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 331: బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లాలోని అందరూ రైస్ మిల్లర్లతో సమావేశము నిర్వహించారు. ఇట్టి సమావేశములో ఈ క్రింది అంశాలపై సమీక్ష చేయడము జరిగినది. 1. 2023-24 ఖరీఫ్ పంట యొక్క సీఎంఆర్ డెలివరీలు 50 % కంటే తక్కువ డెలివరి చేసిన మిలర్లను సెప్టెంబర్ నెలవరకు పూర్తిచేయాలని ఆదేశించారు. 2. 2023-24 యసంగి పంట యొక్క సీఎం ఆర్ డెలివరీ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 3. 2022-23 ఖరీఫ్ సీఎంఆర్ డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వ0 ఇచ్చిన గడవు 26.07.2024 లోపు ప్రభుత్వ0కి బియ్యం రూపంలో గాని నగదు రూపంలో గాని చేలించవలేనన్ని ఆదేశించినారు లేనిచో వారిపై క్రిమినల్ కేసులు చేయబడను మరియు ఆర్.ఆర్ అక్ట్ కింద వారి ఆస్తులు జప్తు చేయబడుననని హెచ్చరించారు. 4. నాయబ్ తహశీల్దార్ (పౌ.స.) లందరు తమ పరధిలోని మిల్లు లన్నిటిని పి.వీ ( ఫిజికల్ వెరిఫికేషన్ ) చేయవలెనన్ని ఆదేశించారు 5. సి డబ్ల్యూ సి, ఎస్ డబ్ల్యూ సి గోదాములలోని ఎఫ్ సి ఐ బోధన్ మరియు కామారెడ్డి అధికారులను మిల్లర్ డెలివరీ చేసిన సీఎంఆర్ బియ్యాన్ని వేగవంతంగా అన్లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఇట్టి సమీక్షా సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యనందం, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శేఖర్, నాయబ్ తహశీల్దార్, మరియు రైస్ మిల్లెర్స్ ప్రెసిడెంట్ కె.లింగం మరియు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొనరు.జిల్లా పౌర సరఫరాల అధికారి కామారెడ్డి

# మ్యాచ్.. సూపర్ ఓవర్‌లో భారత్ విజయం




సూపర్ ఓవర్‌లో భారత్ ఘన విజయం సాధించింది. 3-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది. భారత బ్యాటర్లు తడబడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 137 పరుగులు చేసింది. లంక బ్యాటర్లు 8 వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 137 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. సూపర్ ఓవరులో శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి 2 పరుగులు చేసింది. భారత్ ఫోర్ కొట్టి విజయం సాధించింది. భారత్ బౌలర్లు సూర్య, రింకు, బిష్ణోయ్ చెరో రెండు వికెట్లు తీయగా, వాషింగ్టన్ సుందర్ 4 వికెట్లు తీశాడు.

# మెట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,31 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్ బదిలీపై కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు బుధవారం రోజున రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేయటం వల్ల అపారమైన అనుభవం కలిగిందని, ఈ కళాశాలలో సిబ్బంది "టీమ్ వర్క్"తో పని చేస్తున్నారని కొనియాడారు. అదే విధంగా ఈ కళాశాల నుంచి రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న సముద్రాల అన్వేష్ కోరుట్లకు బదిలీ కాగా, ఆఫీసు సబార్డినేట్ గా పని చేస్తున్న భూ లక్ష్మి జగిత్యాలకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కే.వేంకయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బిల్ల రాజేందర్, మనోజ్ కుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్


తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ (జూలై 31) మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ 5.లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, స్థానిక కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్ తో కలిసి సీసీ రోడ్ నిర్మాణ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్,వార్డు అధ్యక్షులు పర్వతపురం బిక్షపతి, ఎన్. మహేష్, ప్రశాంత్, అంతరం రాంచందర్,అలీ, సాదిక్, వీరేశం అప్ప, కృష్ణ, అంజి, నర్సింహా,శివ, అభి,మహిళలు నిర్మల, నవనీత, జాహెద బేగం, లలిత తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం.

**– జీవో 58, 59 ప్రకారం భూ స్థల పట్టాల రెగ్యులరైజేషన్.**

**– మండలంలో 75 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ.**

**– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేదల పక్షం వైపు కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం పాపన్నపేట మండలంలోని 75 మంది లబ్ధిదారులకు జీవో 58, 59 లో రెగ్యులరైజేషన్ చేసి స్థల పట్టాలను అందజేస్తారు.

# కల్యాణ లక్ష్మి పేదింటి ప్రజల కోసం.

**– పాపన్నపేట మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 31:కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరమని మెదక్ ఎమ్మెల్యే మదనపల్లి రోహిత్ రావ్ అన్నారు. బుధవారం పాపన్నపేట మండలంలోని తుల్జా భవాని ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.

# ఆత్మాభిమానం చంపుకోలేక 600 కి.మీ నడిచాడు!

ఛార్జీకి డబ్బులు లేవని, ఆత్మాభిమానంతో ఎవరినీ అడుక్కోలేక ఓ వృద్ధుడు 600 కిలోమీటర్లు నడిచాడు. ఒడిశాలోని దుమరబెడకు చెందిన సోను బోత్రా (65) కూలి కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. కానీ అక్కడ అతడిని చూసి ఎవరూ పెద్దగా పనికి తీసుకెళ్లలేదు. దీంతో ఛార్జీలకు సరిపడా డబ్బులు లేక 14 రోజుల పాటు నడుచుకుంటూ స్వగ్రామానికి చేరుకున్నాడు. మధ్యలో ఎవరైనా తిండి పెడితే అలసిపోయిన చోటే తిని విశ్రాంతి తీసుకుంటాడు.

# పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలనిఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



: నడికూడ మండలం ఏర్పడిసుమారు ఐదు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదని నడికూడ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూనడికూడ మండలంలోని 11 గ్రామాలు పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో, మిగతా నాలుగు గ్రామాలైన కంఠాత్మకూర్, రామకృష్ణా పురం కౌకొండ, సర్వాపూర్ దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీమండలంలోని 15 గ్రామాల ప్రజల భద్రత ప్రయోజనాల దృష్ట్యా నడికూడ మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంగళవారం పరకాల ఆర్డిఓ కార్యాలయంలో బిజెపి పార్టీ మండల నాయకులు ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపించాలని వారు కోరారు. గత పాలకులు నూతనంగా ఏర్పడిన మండలాన్ని నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని, ఇప్పటికైనా సకాలంలో ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం స్పందించి త్వరితగతిన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని లేని యెడల నడికూడ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల రాజవీరు, కిసాన్ మోర్చా జిల్లా ధాన కార్యదర్శి సింగ బోయిన రవీందర్, బి జె వైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, ఓబీసీ మండల అధ్యక్షుడు మారబోయిన శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లైవుడ్ తయారీలో 68వ సంవత్సరాల విశిష్టతను చాటుకున్న డ్యూరోప్లై

## ప్రధాన వాటాదారులు-కస్టమర్‌లు, ఉద్యోగులతో కలిసి సెలబ్రేట్ చేసుకున్న డ్యూరోప్లై



డ్యూరోప్లై, భారతదేశపు ప్రీమియం ప్రముఖ ప్లైవుడ్ కంపెనీలలో అత్యంత అనుభవం కలిగినది, ప్లైవుడ్ తయారీలో దాని వారసత్వాన్ని కొనసాగిస్తూ 68వ సంవత్సరపు ఎక్సలెన్స్ లెగసీని సగర్వంగా సెలబ్రేట్ చేసుకుంటుంది. ఈ మైలురాయిని చేరుకోవడం అనేది కస్టమర్ సంతృప్తి, నాణ్యత మాత్రమే కాకుండా ఆవిష్కరణల పట్ల దశాబ్దాల తరబడి దాని నిబద్ధతను సూచిస్తుంది.డ్యూరోప్లై దాని ప్రధాన వాటాదారులు – కస్టమర్లు, ఉద్యోగులు, డీలర్లు, కాంట్రాక్టర్లు మరియు కార్పెంటర్లతో ఈ రోజును సెలబ్రేట్ చేసుకుంది. భారతదేశ వ్యాప్తంగా తన మొత్తం 16 బ్రాంచులలో తన ప్రధాన వాటాదారులను సత్కరించడానికి కంపెనీ పలు కార్యక్రమాలను నిర్వహించింది. మిస్టర్ అఖిలేష్ చిట్లాంగియా, మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డ్యూరోప్లై ఇలా అన్నారు, మా క్లయింట్‌ల ఇళ్లు మరియు కార్యాలయాల లోపలి భాగాలను బ్లాక్ బోర్డులు, ప్లైవుడ్, వెనీర్లు తరతరాలుగా ఉండే డోర్‌లతో అమర్చే మా ప్రయత్నంలో, దేశానికి సేవ చేస్తున్నందుకు మాకు గౌరవం ఉంది. కస్టమర్ సంతృప్తిపై మా దీర్ఘకాల దృష్టి కారణంగా, మేము మా క్లయింట్‌ల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చగల ఉత్పత్తులను రూపొందిస్తామని హామీ ఇచ్చే వినూత్న సంస్కృతిని డ్యూరోప్లైలో పెంపొందించగలిగాము. పరిశ్రమలో నాణ్యత ప్రమాణాన్ని సెట్ చేసే ఉత్పత్తులను తయారు చేయడానికి మా తయారీ ప్రక్రియలు సమన్వయం చేయబడ్డాయి. భారతదేశం అంతటా డీలర్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు ఆర్కిటెక్ట్‌లతో మా సన్నిహిత సంబంధాలు ఈ కనెక్షన్‌లను పెంపొందించడానికి వ్యాపారాన్ని ఆరోగ్యకరమైన రీతిలో అభివృద్ధి చెందించడానికి స్వాగతించే వాతావరణాన్ని సృష్టించడం పట్ల మాకున్న నిబద్ధతకు నిదర్శనం."

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా దాని మొత్తం 16 బ్రాంచులలో డ్యూరోప్లై పలు కార్యకలాపాలను నిర్వహించింది. 26 కంటే ఎక్కువ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రస్తుతం, డ్యూరోప్లైకి 4,000 మంది ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లతో పాటు 12,000 మంది కార్పెంటర్లు కాంట్రాక్టర్ల నెట్‌వర్క్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉందన్నారు. భారతదేశం అంతటా అందుబాటులో ఉన్న 450 కంటే ఎక్కువ డిజైన్ ఎంపికలతో, 180 కంటే ఎక్కువ డ్యూరో నిపుణులు భారతదేశం అంతటా రోజువారీ ప్రాతిపదికన బ్రాండెడ్ ప్లైవుడ్ కొనుగోలు ప్రాముఖ్యత గురించి వినియోగదారులకు అవగాహన కల్పిస్తారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు వాటర్ ట్యాంకును బహుకరించిన ఎన్ఆర్ఐ దంపతులు.



మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఆర్వో వాటర్ ను నిల్వ చేయడం కోసం లండన్ లో ఉంటున్న వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజు శ్రావ్య దంపతులు వారి అక్క కీర్తిశేషులు తాళ్ల పెల్లి హైమా జ్ఞాపకార్థం సుమారు పదివేల విలువ గల 200 లీటర్ల సామర్థ్యం గల స్టైన్లెస్ స్టీల్ వాటర్ ట్యాంక్ ను చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు బుధవారం రోజున పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి చేతులమీదుగా రోజున అందజేశారు. ఈ సందర్భంగా మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు ముందుకు రావాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ లండన్ లో ఉంటు ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేసిన తాళ్లపల్లి రాజు, శ్రావ్యా దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి ఫలిత మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని ఎన్నారైలు ప్రభుత్వ పాఠశాలకు మరియు విద్యార్థులకు వారికి తోచిన విధంగా సహాయం చేయాలని అన్నారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అచ్చ సుదర్శన్ కు పిఆర్టియు సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకొజ్వాల సతీష్, పరకాల మాజీ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్ బాబు, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ ,నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు ,పరిషవెని జ్యోతి, ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.

# 104వ డాక్టర్ సాహిత్య రత్న లోక్ షాహిర్ అన్న భావు సాటే జయంతి శుభకాంక్షలు


**మాజీ ఉమ్మడి అదిలాబాద్ జెడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్**


**అన్న భావు సాటే కమిటీ తాలూకా అధ్యక్షులు మాజీ జెడ్పీటీసీ ఉత్తం భలే రావు**



ప్రజలందరికీ డాక్టర్ సాహిత్య రత్న లోక్ షాహిర్ అన్న భావు సాటే తెలియ జేస్తూ జయంతి వేడుకలను ప్రతి ఒక గ్రామంలో శాంతియుతంగా జరుపుకోవాలని ప్రతి ఒక్క జయంతి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం చేసుకొని గ్రామంలో ఉన్న పెద్దలతో కలిసి శాంతియుతంగా జయంతి వేడుకలు ఘనంగా కోరుకుంటున్నాను .

# సినిమా





## కంగువ ముగింపులో కాష్మోరా ప్రవేశం

ఇంకా రెండు నెలలకు పైగానే సమయమున్నప్పటికీ కంగువ మీద అంచనాలు అప్పుడే ఓ రేంజ్ లో ఉన్నాయి. రెండేళ్లకు పైగా గ్యాప్ తో సూర్య నటించిన ప్యాన్ ఇండియా మూవీ కావడంతో అన్ని భాషల్లోనూ డిమాండ్ ఎక్కువగా ఉంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన బిజినెస్ ని నిర్మాత జ్ఞానవేల్ రాజా భారీ ఎత్తున ఆశిస్తున్నారు. అక్టోబర్ 10 దసరా కానుకగా రిలీజవుతున్న ఈ విజువల్ గ్రాండియర్ లో దిశా పటాని హీరోయిన్ గా, బాబీ డియోల్ విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. సూర్య రెండు కాలాలకు సంబంధించిన వీరుడిగా డ్యూయల్ రోల్ చేస్తున్నాడు. కంగువలో చాలా సర్ప్రైజులు ఉంటాయట. ముఖ్యంగా అన్నదమ్ములు సూర్య, కార్తీ ఒకే ఫ్రేమ్ లో కనిపించే ఎపిసోడ్ ఓ రేంజ్ లో పేలిందని చెన్నై టాక్. క్లైమాక్స్ చివరి ఘట్టంలో కార్తీ ఎంట్రీ ఉంటుందని, పార్ట్ 2కి లీక్ ఇచ్చే ముఖ్యమైన ట్విస్టు తన చుట్టే అల్లారని తెలిసింది. అంటే కాష్మోరాగా వస్తాడా లేక ఖైదీ ఢిల్లీగా కనిపిస్తాడా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్. ఒకవేళ సూర్య కూడా రోలెక్స్ గా కనిపించినా ఆశ్చర్యం లేదు. టైం ట్రావెల్ కాన్సెప్ట్ కాబట్టి సినిమాటిక్ లిబర్టీని ఎంతైనా వాడుకోవచ్చు. దర్శకుడు సిరుతై శివ చాలా ప్రత్యేకంగా ఈ ఇద్దరి పాత్రలను డిజైన్ చేసినట్టు ఇన్ సైడ్ న్యూస్. సో ముఖ్యమైన లీకు బయటికి వచ్చేసింది కాబట్టి హైప్ మరింత పెరగడం ఖాయం. నెల రోజులు పూర్తిగా ప్రమోషన్ల కోసమే కేటాయించబోతున్న కంగువ టీమ్ దీన్ని బాహుబలి, ఆర్ఆర్ఆర్ రేంజ్ లో పబ్లిసిటీ చేయాలని చూస్తున్నారు. కేరళ, కర్ణాటకలో ఉదయం నాలుగు గంటల నుంచే షోలు వేసేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## సినిమా చిన్నది... అండదండలు పెద్దవి

అంతో ఇంతో ఇమేజ్ ఉన్న హీరోలకే ఓపెనింగ్స్ రావడం మహా కష్టమైపోయింది. అలాంటిది ఒక క్యారెక్టర్ ఆర్టిస్టుతో టైటిల్ రోల్ చేయించి దాన్ని రిలీజ్ చేయడమంటే మాటలు కాదు. మారుతినగర్ సుబ్రహ్మణ్యం నిర్మాతలు ఆ రిస్క్ చేశారు. రావు రమేష్ హీరోగా రూపొందిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ ఆగస్ట్ 23 విడుదలవుతోంది. నిన్న ట్రైలర్ వదిలారు. కామెడీ బాగానే వర్కౌట్ చేసినట్టు కనిపిస్తోంది. కుర్రాడు అంకిత్ కొయ్య ఆయన కొడుకుగా కీలక పాత్ర పోషించిన ఈ చిన్న సినిమాకు పెద్ద అండదండలు అందుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది ఒకరకమైన ఘనతగానే చెప్పుకోవాలి. దర్శకుడు సుకుమార్ భార్య తబిత సుకుమార్ మారుతీ నగర్ సుబ్రహ్మణ్యంకు సమర్పకురాలిగా వ్యవహరించగా రామ్ చరణ్ ద్వారా ట్విట్టర్ లో ట్రైలర్ లాంచ్ చేయించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల డిస్ట్రిబ్యూషన్ మొత్తాన్ని మైత్రి మూవీ మేకర్స్ కొనేసుకున్నారు. సో థియేటర్ల సమస్య రాదు. ఎలాగూ ఆగస్ట్ 15 రిలీజయ్యే డబుల్ ఇస్మార్ట్, మిస్టర్ బచ్చన్, తంగలాన్ మూడింటి నైజామ్ రైట్స్ మైత్రి దగ్గరే ఉన్నాయి. సో స్క్రీన్లు ఎక్కువ తక్కువ ఎలాంటి అవసరం వచ్చినా మైత్రి నెట్ వర్క్ బ్రహ్మాండంగా ఉపయోగపడుతుంది. పాజిటివ్ టాక్ రావడమొకటే ఆలస్యం. ఒక మధ్యతరగతి తండ్రి సెల్ ఫోన్ కొన్నాక అతని అకౌంట్ లో లెక్కలేనంత డబ్బు వచ్చాక ఏం జరిగిందనే పాయింట్ తో మారుతీనగర్ సుబ్రహ్మణ్యం రూపొందింది. దర్శకుడు లక్ష్మణ్ కార్య నటుడు రావు రమేష్ టైమింగ్ ని ఫుల్లుగా వాడుకున్నట్టు ట్రైలర్‌లో అర్థమైపోయింది.



## మోక్షజ్ఞ ఎంట్రీకి ముహూర్తం ఖరారు ?

నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న మోక్షజ్ఞ ఎంట్రీకి రంగం సిద్ధమయ్యిందని ఇన్ సైడ్ టాక్. అంతర్గతంగా వినిపిస్తున్న సమాచారం మేరకు సెప్టెంబర్ 6న పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలుపెడతారని తెలిసింది. ప్రశాంత్ వర్మ దర్శకుడిగా రూపొందబోయే ఈ ఫాంటసీ సోషల్ డ్రామాని పక్కా స్క్రిప్ట్ తో తెరకెక్కించబోతున్నట్టు వినికిడి. అన్ స్టాపబుల్ ప్రోమో షూటింగ్ సమయం నుంచే బాలయ్యతో ట్రావెల్ చేస్తున్న ప్రశాంత్ వర్మ అప్పటి నుంచే ఒక ఐడియా చెబుతూ వచ్చారట. ఫైనల్ గా ఒక వెర్షన్ ఇద్దరికీ బాగా నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. అధికారిక ప్రకటన రాలేదు కాబట్టి ధృవీకరించలేం కానీ మొత్తానికి తెరవెనుక పనులు జరుగుతున్న మాట వాస్తవం. మోక్షజ్ఞకు ఫోటో షూట్ చేశారు. శాంపిల్ లుక్స్ ని సోషల్ మీడియాలో వదిలాక మంచి స్పందన వచ్చింది. ఊహించని విధంగా మేకోవర్ కావడం చూసి బాలయ్య ఫ్యాన్స్ సంతోషపడ్డారు. ఇంతకు ముందు ఉన్న అనుమానాలన్నీ తీరిపోయాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికే సత్యానంద్ తదితరుల వద్ద శిక్షణ తీసుకున్న మోక్షజ్ఞని వీలైనంత వరకు వచ్చే ఏడాది థియేటర్లలో చూపించాలని బాలకృష్ణ కోరిక. అది నెరవేరడం ప్రశాంత్ వర్మ చేతుల్లో ఉంటుంది. మొత్తానికి మంచి కాంబో సెట్ అయినట్టేనని చెప్పాలి. నందమూరి ఫ్యామిలీ నుంచి బాలకృష్ణ, హరికృష్ణ, తారకరత్న, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ తర్వాత కొత్త జనరేషన్ నుంచి వస్తున్న హీరోగా మోక్షజ్ఞ మీద మాములు అంచనాలు ఉండబోవడం లేదు.






## కల్యాణ్‌రామ్ ఫైరింగ్ మూడ్

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్  నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి %చీఖ=%21. ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే %చీఖ=%21 అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలున్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అశోక క్రియేషన్స్ తెరకెక్కిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

అలా ఎలా సినిమా తర్వాత అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ మూవీ క్లైమాక్స్ షూట్ పూర్తయింది. ఈ కీలక సన్నివేశాన్ని కల్యాణ్ రామ్ టీం 30 రోజులకుపైగా చిత్రీకరించిందట. హైదరాబాద్ శివారు ప్రాంతంలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఈ షెడ్యూల్‌ను చిత్రీకరించారు. అంతేకాదు క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. ఇది కల్యాణ్ రామ్ కెరీర్‌లోనే భారీ మొత్తం కావడం విశేషం.

బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందన్న వార్త ఇప్పుడు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తోంది. సోహైల్ ఖాన్, సయీ మంజ్రేకర్, శ్రీకాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ఆరోగ్యం




## చక్కెర మానేస్తే ప్రయోజనాలున్నాయా?

చక్కెర ఒక కార్బోహైడ్రేట్. శరీరానికి శక్తిని అందించేందుకు మూలం. పండ్లు, పాల ఉత్పత్తులు తీసుకున్నప్పుడు వాటిలోని చక్కెరను బాడీ విచ్ఛిన్నం చేస్తుంది. ఎనర్జీగా మారుస్తుంది. అయితే ఇలా నేచురల్ ఫ్రూట్స్, మిల్క్ ప్రొడక్ట్స్ కాకుండా ఆర్టిఫీషియల్ షుగర్ కంటెంట్ తీసుకున్నట్లయితే ఆరోగ్యం ప్రతికూలంగా ప్రభావితం అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి మధుమేహం వ్యాధికి దారితీస్తుంది. మరిన్ని దీర్ఘకాలిక ఎఫెక్ట్స్ చూపుతుంది. అలా కాకుండా పంచదార తీసుకోవడం మానేస్తే ఏం జరుగుతుందో తెలుసుకుందాం. షుగర్ తీసుకోవడం తగ్గించడం మొదలుపెడితే ఆటోమేటిక్ గా బరువు తగ్గడం స్టార్ట్ అయిపోతుంది అంటున్నారు నిపుణులు. ఎందుకంటే చక్కెరలో ఎక్కువ మొత్తంలో ఉండే కేలరీలు.. ఆకలిని పెంచుతుంది. అధికంగా తినడానికి కారణం అవుతుంది. అందుకే దీన్ని తీసుకోవడం ఆపేస్తే ఆకలి తగ్గి.. తక్కువ ఆహారం తీసుకుంటారు. బరువు నియంత్రణలో ఉంటుంది. చక్కెర తీసుకున్నప్పుడు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో పెరుగుదల క్రాష్ లకు కారణం అవుతుంది. తద్వారా శక్తిస్థాయిలలో హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. అదే అసలు మీ ఆహారంలో చేర్చుకోలేకపోతే స్థిరమైన గ్లూకోజ్ లెవెల్స్ మెయింటైన్ అవుతాయి. ఇది రోజంతా స్థిరమైన శక్తిని అందిస్తుంది. అధిక చక్కెర తీసుకోవడం మొటిమలు, రోసేసియా వంటి చర్మ పరిస్థితులకు దారితీస్తుంది. వాపు, మంటను పెంచుతుంది. షుగర్ తీసుకోనప్పుడు ఇవేవీ ఉండవు. స్కిన్ మెరిసిపోతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చక్కెర తగ్గించడం బెస్ట్ ఆప్షన్. కొలెస్ట్రాల్ స్థాయిలను త గ్గించి.. గుండె జబ్బులకు దారితీసే కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. అధిక పంచదార వినియోగం కాగ్నిటివ్ ఫంక్షన్ ను ప్రభావితం చేస్తుంది. బ్రెయిన్ ఫాగ్ కు దారితీస్తుంది. గ్లూకోజ్ స్థాయిలు సరిగ్గా మెయింటైన్ అవుతుండటం వల్ల.. ఫోకస్ పెరుగుతుంది. అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. చిరాకు, ఆందోళన తగ్గించి.. మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు హెల్ప్ చేస్తుంది. మూడ్ బూస్ట్ చేస్తూ డిప్రెషన్ లక్షణాలు తగ్గిస్తుంది.

## ఈ అలవాట్లు డేంజర్..

### మానుకోకపోతే కిడ్నీలు పాడవుతాయ్!



మనం ఆరోగ్యంగా ఉండటంలో రోజువారీ అలవాట్లు కీ రోల్ పోషిస్తాయని నిపుణులు చెప్తున్నారు. ఎందుకంటే అవి శారీరక విధులను, అవయవాల పనితీరును నియంత్రిస్తాయి. ముఖ్యంగా కొన్ని రకాల హాబిట్స్ కిడ్నీ హెల్త్‌పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉటుందని, వాటిని మానుకోవాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అవేంటో చూద్దాం. పలువురు బిజీగా ఉండటం వల్లనో, బయట ఉన్నప్పుడు టాయిలెట్స్ అందుబాటులో లేకనో బ్లాడర్ ఫుల్ అయినప్పటికీ మూత్ర విసర్జనకు వెళ్లకుండా ఆలస్యం చేస్తుంటారు. తర్వాత చేద్దాం లే అనుకొని కంట్రోల్ చేసుకుంటారు. కానీ ఇది కిడ్నీల ఆరోగ్యంపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపుతుందని, తరచూ ఇలా మూత్రాన్ని బిగపట్టుకునే అలవాటు కిడ్నీల ఫెయిల్యూర్‌కు దారితీసే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. అలాంటి అలవాటును వెంటనే మానుకోవాలని సూచిస్తున్నారు. కొందరు ఏం అవుతుందిలే అనుకొని నీళ్లు తక్కువగా తాగుతుంటారు. కానీ ఈ అలవాటు ప్రమాదకరం. శరీరానికి సరిపడా నీరు తాగకపోతే హైడ్రేటెడ్‌గా ఉండలేరు. అలాగే కిడ్నీలు సక్రమంగా పనిచేయడానికి నీరు చాలా అవసరం. బాడీలో నీటికొరత ఏర్పడితే శరీరంలోని విష పదార్థాలను ఫిల్టర్ చేయడంలో కిడ్నీలు విఫలం అవుతాయి. దీంతో కిడ్నీ స్టోన్స్, ఇతర సమస్యలు వస్తాయని నిపుణులు చెప్తున్నారు. అందుకే రోజుకు ఏడెనిమిది గ్లాసుల వరకు నీరు తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. జంక్ ఫుడ్స్ తరచుగా తీసుకునే అలవాటు క్రమంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను దూరం చేస్తుంది. ముఖ్యంగా బేకన్, సాసేజ్, హాట్ డాగ్లు, రెడ్ మీట్, పిజ్జా, బర్గర్, అదర్ ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకునే వారు హెల్తీ ఫుడ్‌పై ఆసక్తి చూపరు. వీరు తాజా పండ్లు, కూరగాయలు, ఫైబర్ ఫుడ్ ఆహారంలో భాగంగా తీసుకోవడాన్ని దీర్ఘకాలంపాటు తగ్గించడంవల్ల కిడ్నీలు పాడయ్యే చాన్సెస్ ఉంటాయని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అందుకే వాటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

## పాదాల విషయంలో జాగ్రత్తలు..



ఈరోజుల్లో అనేకమందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో డయాబెటిస్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా దీని కారణంగా 15 శాతం మంది ఇన్ఫెక్షన్లు సోకి ఫుట్ అల్సర్లకు గురవుతున్నారని, పాదాలను తొలగించుకుంటున్న పరిస్థితిని ఏర్పడుతోందని నివేదికలు పేర్కొంటున్నాయి. పాదాలకు గాయాలు కావడం, పరిశుభ్రత పాటించకపోవడం, సాక్సులు వేసుకునే ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం వంటివి ఇందుకు కారణం అవుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

ఏ విధమైన కేర్ తీసుకోవాలో సూచిస్తున్నారు. డయాబెటిక్ పేషెంట్లలో పాదాలు రంగు మారడం, చీలమండ వాపు, కాళ్లల్లో నొప్పి, పుండ్లు ఏర్పడటం, గోర్లు ఎక్కువగా పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇలాంటి వారు సాక్స్ వేసుకునే ముందు జాగ్రత్త తీసుకోవాలి. ముఖ్యంగా డైలీ అవే సాక్సులు అస్సలు వాడకూడదు. ఉతికినవి లేదా కొత్తవి వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. డయాబెటిక్ ఫుట్ ప్రాబ్లమ్స్ ఎదుర్కొంటున్న వారు పాదాలను డైలీ గోరు వెచ్చని నీరు, సబ్బుతో శుభ్రపర్చుకోవాలి. స్నానం చేసినప్పుడు, వర్షంలో తడిసి వచ్చినప్పుడు పాదాలపై తడిలేకుండా వెంటనే తుడుచుకోవాలి. లేకుంటే ఫంగల్ ఇన్ఫెక్షన్లు డెవలప్ కావచ్చు. కాలి గోర్లను కత్తిరించేటప్పుడు శుభ్రమైన నెయిల్ కట్టర్‌ను మాత్రమే వాడాలి. ఒకవేళ నొప్పిగా అనిపిస్తే గోర్లు తీయడం ఆపివేయాలి. తర్వాత డాక్టర్ల సలహా పాటించాలి. అలాగే పాదాలపై జిడ్డుతో ఇబ్బంది పడుతుంటే తడిగా ఉండే ప్యూమిస్ స్టోన్‌తో సున్నితంగా రుద్దడం ద్వారా తొలగించుకోవచ్చు. చెప్పులు లేదా షూలు వాడేటప్పుడు పాదాలకు సరిపడా పొడవు, వెడల్పు ఉండేలా చూసుకోవాలని నిపుణులు చెప్తున్నారు. లేకుంటే వాటి రాపిడివల్ల గాయాలు, పుండ్లు ఏర్పడవచ్చు. అలాగే పాదాలలో రక్త ప్రసరణ సక్రమంగా ఉండాలంటే డైలీ 30 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీస్ ఉండేలా చూసుకోవాలి.

## అల్జీమర్స్ సమస్యకు ఇలా చెక్!



అల్జీమర్స్, పార్కిన్సన్స్ తరచుగా ప్రజలను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన వారు సులభంగా ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వైద్యులు ఈ వ్యాధులకు సరైన మందు కనుగొనలేకపోయారు. అయితే ఇప్పుడు దీనికి సంబంధించి షాకింగ్ రిపోర్ట్ వచ్చింది. దాని నివారణ పిల్లి మలంలో దాగి ఉందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. శాస్త్రవేత్తల ప్రకారం.. పిల్లి మలంలో టాక్సోప్లాస్మా గోండి అనే పదార్థం కనిపిస్తుంది. ఇది అల్జీమర్స్ (%ూ శ్రీ ఓ ష్ట్ర వ ఱ ఎ వ తీ ం %), పార్కిన్సన్స్ చికిత్సలో ఉపయోగించవచ్చు. టాక్సోప్లాస్మా గోండి అనేది ఒక రకమైన ప్రోటీన్. ఇది మెదడులో డోపమైన్ స్థాయిని పెంచుతుంది. ఇది అల్జీమర్స్, పార్కిన్సన్స్ నుండి సులభంగా బయటపడవచ్చు. ఎలుకలపై పరిశోధన చేసిన తర్వాత శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని నిర్ధారించగలరు. ఇంతకు ముందు చాలాసార్లు అల్జీమర్స్, పార్కిన్సన్‌లకు నివారణను కనుగొనే ప్రయత్నాలు జరిగాయి. కానీ మెదడులోని నిరోధిత న్యూరాన్‌లకు చికిత్స అందించడం సాధ్యం కాలేదు. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఓడెడ్ రెచావి ప్రకారం.. మన మెదడును నియంత్రించే పదార్థాన్ని శాస్త్రవేత్తలు మొదటిసారిగా కనుగొన్నారు. కొత్త విషయాలను కనిపెట్టే బదులు ఇప్పటికే అందుబాటులో ఉన్న వాటిపై దృష్టి పెట్టాలని నేను భావిస్తున్నాను. శాస్త్రవేత్తల ప్రకారం.. టాక్సోప్లాస్మా గోండి అనే పదార్థం అల్జీమర్స్, పార్కిన్సన్స్ మందులలో ఉపయోగించవచ్చు. ఈ మూలకాలు జీర్ణవ్యవస్థ నుండి మెదడుకు వెళ్లి న్యూరాన్‌లకు ప్రోటీన్‌ను అందిస్తాయి. అయితే దీని వినియోగం గర్భిణీ స్త్రీలకు హానికరం. అల్జీమర్స్, పార్కిన్సన్స్, రెట్ సిండ్రోమ్ వంటి వ్యాధులు ప్రోటీన్ లోపంతో సంబంధం కలిగి ఉన్నాయి. అయినా ఇలా ఎందుకు జరుగుతుంది? శాస్త్రవేత్తలు ఇప్పటికీ దీనికి సమాధానం కనుగొనలేదు. అల్జీమర్స్, పార్కిన్సన్స్ మెదడు సంబంధిత వ్యాధులు. అల్జీమర్స్‌లో జ్ఞాపకశక్తి క్రమంగా తగ్గుతుంది. పార్కిన్సన్‌లో మెదడు నెమ్మదిగా పని చేస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం, రోజువారీ కార్యకలాపాల్లో ఇబ్బంది వంటి అంశాలు అల్జీమర్స్ లక్షణాలలో పరిగణించబడతాయి. పార్కిన్సన్స్ లక్షణాల గురించి మాట్లాడుకుంటే.. ఇది వణుకు, కండరాల దృఢత్వం, నెమ్మదిగా మెదడు పనితీరును కలిగి ఉంటుంది.

## ఆ సమస్యలన్నీ మాయం అవ్వాలంటే

### స్నానం చేసేటప్పుడు బకెట్లో వీటిని కలపాల్సిందే!



మామూలుగా మనకు సీజన్ లు చేంజ్ అయినప్పుడు రకరకాల చర్మ సమస్యలు వస్తూ ఉంటాయి. మనం ఎంత శుభ్రంగా చర్మం ఫ్రెష్ గా అనిపించదు. మరి ముఖ్యంగా వేసవికాలంలో ప్రైవేట్ భాగాల్లో దుర్వాసన, చర్మంపై దద్దుర్లు, ర్యాష్ అన్నీ వచ్చేస్తాయి. చెమట కారణంగానే ఇవన్నీ వస్తూ ఉంటాయట. అయితే అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పాలతో స్నానం చేస్తే చాలా రకాల సమస్యలు దూరం అవుతాయట. అయితే అన్ని పాలతో స్నానం చేయలేం కాబట్టి స్నానం చేసే నీటిలో పాలు కలుపుకుంటే సరిపోతుంది అని చెబుతున్నారు. పాలు చర్మపురంగును కూడా మెరుగుపరుస్తాయట. అయితే పాలు తో స్నానం చేయలేని వారు కొద్దిగా కాటన్ తీసుకుని పాలను చర్మంపై అప్లై చేసి పది నిమిషాల తర్వాత చర్మాన్ని నీటితో శుభ్రం చేసుకోవడం వల్ల ఇలాంటి చర్మ సమస్యలు రావు అంటున్నారు వైద్యులు. కాగా పాలలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. పాలు చర్మపు రంగును కూడా మెరుగుపరుస్తాయట. అలాగే స్నానం చేసే నీటిలో కొంచెం పసుపును కలుపుకొని కూడా స్నానం చేయవచ్చు అని చెబుతున్నారు. చాలా మంది స్త్రీలు స్నానానికి ముందు ఒంటికి పసుపు రాసుకొని స్నానం చేస్తూ ఉంటారు. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మానికి వరం కంటే తక్కువ కాదు. మీరు స్నానానికి పసుపు నీటిని ఉపయోగించవచ్చుట. గోరు వెచ్చగా ఉన్న నీటిలో 1 కప్పు పసుపు వేసి నీళ్లు బాగా కలపాలి. తర్వాత ఆ నీటితో స్నానం చేయడం వల్ల ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే యాపిల్ సైడర్ వెనిగర్ నీటితో స్నానం చేయడం కూడా చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది, ఎందుకంటే ఈ నీటితో స్నానం చేయడం వల్ల శరీర దుర్వాసన తొలగిపోవడమే కాకుండా చర్మ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని చెబుతున్నారు.

## జీడిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



జీడిపప్పు అంటే తెలియని వారుండరు. అందరికీ ఇష్టమైన డ్రైఫ్రూట్ ఇది. జీడిపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. జీడిపప్పులో అనేక విటమిన్లు, ఇతర పోషకాలు ఉంటాయి. అలాగే ఎవరికైనా ఆరోగ్య సంబంధిత సమస్యలు ఉంటే జీడిపప్పు నయం చేస్తుంది. అయితే జీడిపప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుందని కొందరు నమ్ముతారు. దీని వెనుక ఉన్న నిజం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జీడిపప్పు తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగదు. ఎందుకంటే జీడిపప్పులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వేరుశెనగ, జీడిపప్పులో కొలెస్ట్రాల్ సున్నా. కొత్త అధ్యయనాల ప్రకారం.. ఆహార కొలెస్ట్రాల్ శరీరంపై గణనీయమైన ప్రభావాన్ని చూపదని పేర్కొంది. జీడిపప్పు ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్. ఇందులో విటమిన్ ఇ, విటమిన్ కె, విటమిన్ బి6, జింక్, ప్రోటీన్, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు జీడిపప్పు చాలా మేలు చేస్తుంది. జీడిపప్పులో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి చెడు (ఎల్‌డిఎల్) కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇటీవలి పరిశోధనల ప్రకారం.. జీడిపప్పు తినడం వల్ల ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరగదు. హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. జీడిపప్పులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను దూరం చేస్తాయి. జీడిపప్పు తినడం వల్ల రక్తనాళాలు కూడా సక్రమంగా పనిచేస్తాయి. జీడిపప్పును రోజూ తినడం వల్ల బిపి, ట్రైగ్లిజరైడ్ స్థాయి, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. జీడిపప్పు తినడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. పరిశోధనల ప్రకారం జీడిపప్పులో ఉండే విటమిన్లు శరీరానికి మేలు చేస్తాయి. ఇది శరీరం వాపు, తిమ్మిరిని నయం చేస్తుంది. ఇందులో సహజ చక్కెర ఉంటుంది. స్త్రీలు తప్పనిసరిగా జీడిపప్పు తినాలి. ఇలా చేయడం వల్ల రోజంతా ఎనర్జిటిక్ గా ఉంటారు.

## లవంగాలు తింటే ఏం జరుగుతుంది?



మన వంటింట్లో దొరికే మసాలా దినుసులలో లవంగాలు కూడా ఒకటి. లవంగాల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్నా విషయం మనందరికి తెలిసిందే. వీటిని ఎన్నో రకాల వంటకాలలో ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని వంటల్లో ఉపయోగించడం వల్ల కూరకు రుచి పెంచడంతో పాటు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది. ఈ లవంగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు. అయితే ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్న ఈ లవంగాలను డయాబెటిస్ పేషెంట్లు తినవచ్చా తినకూడదా? ఈ విషయం గురించి నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం..యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్న లవంగాలు డయాబెటీస్ పేషెంట్లకు దివ్య ఔషధంలా పనిచేస్తుందని చెబుతున్నారు. ఈ లవంగాల్లో ఉండే పోషకాలు జీవక్రియ సమస్యలను తగ్గిస్తాయట. అదేవిధంగా మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని, దాంతో మన శరీరం ఎన్నో రోగాలకు దూరంగా ఉంటుందని చెబుతున్నారు. కాగా లవంగాల్లో ఫైబర్, కాల్షియం, మాంగనీస్, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇది మన శరీరానికి అవసరమైన శక్తిని అందించడానికి సహాయపడతాయి. కాగా లవంగాలు డయాబెటీస్ పేషెంట్ల శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుందట. మధుమేహులు లవంగాలను ఇన్సులిన్ హార్మోన్లు, జీవక్రియ, శక్తిని ప్రేరేపించడానికి రోజూ లవంగాలను తినవచ్చు. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారు ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచడానికి లవంగాలు తినడం మంచిదని చెబుతున్నారు. అలాగే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుందట. కాగా లవంగాలను ఆహారంలో తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజుకు కనీసం 1.5 గ్రాముల లవంగాలు తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయని చెబుతున్నారు. ఇన్ఫ్లుయెంజా, డెంగ్యూ దోమల ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడంలో లవంగాలు చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తాయని చెబుతున్నారు. ఈ లవంగాలను తింటే శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందట. ఇకపోతే లవంగాలు తరచూ తీసుకోవడం వల్ల కడుపు రుగ్మతలు, వాంతులు, వికారం వంటి జీర్ణ సమస్యలను నయం చేయడానికి కూడా సహాయపడతాయని చెబుతున్నారు.


# ఇప్పటికీ 12 మంది విద్యార్థుల ఆచూకీ తెలియడం లేదు



**న్యూఢిల్లీ:** ఓల్డ్ రాజేంద్ర నగర్‌లోని ఐఏఎస్ కోటింగ్ సెంటర్‌లోని సెల్లార్‌ను వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థుల మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో లోక్‌సభ ఎంపీ పప్పు యాదవ్ మంగళవారంనాడు కీలక వ్యాఖ్య చేశారు. కోచింగ్ సెంటర్‌లోని 10 నుంచి 12 మంది విద్యార్థుల జాడ ఇప్పటికీ తెలియకుండా ఉందని అన్నారు. "కోచింగ్ సెంటర్‌లో మృతి చెందిన విద్యార్థులు ముగ్గురు మాత్రమే కాదు. ఆరుగురు మిస్సింగ్ విద్యార్థుల లిస్ట్ కూడా ఉంది. అయితే కనీసం 10 నుంచి 12 మంది ఆచూకీ గల్లంతయినట్టు నేను అనుకుంటున్నాను. వాస్తవాలను దాచిపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని యాదవ్ పేర్కొన్నారు.

దేశంలో కోచింగ్ సంస్థల విషయంలో ఎలాంటి దూరదృష్టి లేదని, ఎలాంటి గైడ్‌లైన్స్ లేవని పప్పు యాదవ్ అన్నారు. కోచింగ్ సంస్థలను నియంత్రించేందుకు ప్రభుత్వం చట్టం తేవాలని సూచించారు. విద్యార్థులకు ఎక్కడా భద్రత లేదని, వంచనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. కోటలో 900 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, బీహార్ నుంచే అత్యధికంగా 60 శాతం విద్యార్థులు చదవుల కోసం బెంగళూరు, కోట, ఢిల్లీ వెళ్తున్నారని, యూపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే వారిలో ఎక్కువ మంది బీహార్ విద్యార్థులే ఉంటున్నారని చెప్పారు. బీహార్ ప్రజలు ఇతర రాష్ట్రాల్లో తమ పిల్లల చదువులకు రూ.40,000 కోట్లు ఖర్చుచేస్తున్నారని, ప్రభుత్వం మాత్రం వారి భద్రతపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాగా, మరోవైపు యూపీఎస్సీ ఆశావహుల మరణంపై ఢిల్లీ ఓల్డ్ రాజేంద్రనగర్‌లో విద్యార్థులు నిరసనలు కొనసాగుతున్నారు. గత ఆదివారం భారీ వర్షాలతో కోచింగ్ సెంటర్‌లోని సెల్లార్‌లోకి వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఇతమిత్థంగా మృతుల సంఖ్య వెల్లడించాలని నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# వయనాడ్‌ను ఆదుకోండి



**న్యూఢిల్లీ:** కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి భారీగా ప్రాణనష్టం జరగడంతో కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని వయనాడ్ మాజీ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ప్రకృతి వైపరీత్యంలో బాధితులకు తక్షణ పరిహారం విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. లోక్‌సభలో మంగళవారం నాడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ, తరచు ప్రకృతి వైపరీత్యాలకు అతలాకుతలమయ్యే ప్రాంతాల పరిరక్షణకు కార్యాచరణ పథకాన్ని తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

'ఈరోజు ఉదయం కొండచరియలు విరిగిపడటంతో వయనాడ్ అతలాకుతలమైంది. 45 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ముండక్కై ప్రాంతంతో సంబంధాలు తెగిపోయాయి. భారీగా జరిగిన ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని ఇంకా అంచనా వేయాల్సి ఉంది" అని రాహుల్ తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో తాను మట్లాడినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం సహాయక చర్యలు, మెడికల్ కేర్‌తో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించాలని, అవసరమైతే పరిహారం పెంచాలని కోరారు. కీలకమైన కమ్యూనికేషన్, రవాణా లైన్స్‌ను పునరుద్ధరించాలని, సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించాలని, బాధిత కుటుంబాల పునరావాసానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు.

దేశంలో కొండచరియలు విరిగిపడుతున్న ఘటనలపై రాహుల్ ఆందోళన వ్యక్తం చేస్తూ, వయనాడ్, వెస్టన్ ఘాట్స్‌లోని పలు ప్రాంతాల్లో కొండచరియల ముప్పుపై పలు సార్లు తాను మాట్లాడానని, గత కొన్నేళ్లుగా దేశంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలు బాగా పెరిగాయని అన్నారు. ల్యాండ్‌స్లైడ్ ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ముప్పు నివారించే చర్యలు చేపట్టాలని, పర్యావరణపరంగా బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో తరచు జాతీయ విపత్తుల తీవ్రతను గుర్తించి వాటి నివారణకు తక్షణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**పెను విలయం..**

కాగా, వయనాడు జిల్లా మెప్పాడిలో రెండు చోట్ల కొండ చరియలు విరిగిపడి వరద ప్రవాహం ఏరులై పారుతోంది. ఒకవైపు సహాయక చర్యలు కొనసాగుతుండగా, మంగళవారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. కోజికోడ్, మలప్పురం, కాసర్ గఢ్ జిల్లాలతోపాటు వయనాడుకు రెడ్ అలర్ట్ జారీచేసింది. పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిసూర్, పలక్కాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇష్యూ చేసింది. కొండచరియలు విరిగిపడటంతో వయనాడులో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఐదారు గ్రామాల్లో వరద నీరు పోటెత్తింది. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేసింది. చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. మహా వృక్షాలు కూడా నెలకొరిగాయి.

# ఈ ప్రభుత్వానికి సిగ్గని మాత్రం అనిపించడం లేదు

**న్యూఢిల్లీ :** జార?ండ్‌లో రైలు ప్రమాదం కారణంగా ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతోపాటు 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై విపక్ష పార్టీలు కాస్తా ఘాటుగా స్పందించాయి. ఆ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ లక్ష్యంగా చేసుకుని ఆ యా పార్టీలోని కీలక నేతలు విమర్శనాస్త్రాలు సంధించారు.

**శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక...**

శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ.. రైలు ప్రమాదాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయన్నారు. అయితే ఈ ప్రమాదాలపై కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన మాత్రం అంతంత మాత్రంగానే ఉంటుందని పేర్కొన్నారు. ఇంకా చెప్పాలంటే.. మోదీ ప్రభుత్వానిది అవమానకరమైన ఉదాసీనతగా ఎంపీ ప్రియాంక పేర్కొన్నారు. ఇప్పటి వరకు చాలా రైలు ప్రమాదాలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ ప్రియాంక గుర్తు చేశారు. కానీ నేటికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లో మాత్రం జవాబుదారీతనం కనిపించడం లేదన్నారు. ఇలా తరచు రైలు ప్రమాదం చోటు చేసుకోవడం.. అలా నష్ట పరిహారం ప్రకటించడం.. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేయిస్తామని పేర్కొడనడం.. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లో మరో పీఆర్ రీల్ అప్ లోడ్ చేసుకుంటారంటూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వ్యవహార శైలిని ఎండగట్టారు. ఈ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. రీల్ మంత్రి అంటూ అభివర్ణించారు. రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసి పోతున్నాయని.. ఆ క్రమంలో ప్రయాణికులు మరుగుదొడ్లలో కూర్చుని ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఈ తరహా ఘటనలు జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి మాత్రం సిగ్గని పించడం లేదన్నారు. జార?ండ్‌లోని అధికార జార?ండ్ ముక్తి మోర్చ పార్టీ సైతం దాదాపుగా ఇదే తరహా ఆరోపణలు సంధించింది.



**ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ..**

ఇక సమాజవాదీ ఎంపీ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వ హయాంలో రికార్డు స్థాయిలో పేపర్ల లీకులు జరిగాయన్నారు. అలాగే అదే స్థాయిలో రైలు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఇన్ని ప్రమాదాలు జరిగినా.. ఇంత మంది ప్రాణాలు పోగోట్టుకొంటున్నా.. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రైలు ప్రమాదాల్లో.. రైల్వే భద్రతలో మాత్రం ఈ ప్రభుత్వం ట్రాక్ రికార్డు సృష్టించిందంటూ మోదీ ప్రభుత్వానికి సుతిమెత్తగా చురకలంటించారు.

**టీఎంసీ నేతలు..**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు సుస్మిత దేవ్, సాగరిక ఘోష్‌లు సైతం స్పందించారు. రైలు ప్రమాదాలపై జవాబుదారీతనంలో రైల్వే మంత్రిత్వ శాఖది శూన్యమన్నారు. అలాగే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ జవాబుదారీతనం సైతం శూన్యమని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ తరహా ప్రమాదం జరిగినా? కేంద్ర ప్రభుత్వం నుంచి మాత్రం సమాధానం అయితే ఉండదన్నారు. ఇంకా ఇటువంటి ఎన్ని రైలు ప్రమాదాలు జరిగితే.. కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోనని వారు సందేహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జవాబుదారీతనంతోపాటు బాధ్యతల నుంచి తప్పించుకోవడంతో.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై 'సుప్రీం' ఆగ్రహం.. రూ.2లక్షల జరిమానా!






సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ప్రకారం రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి నిర్ణయం తీసుకోవడంపై జాప్యంపై మండిప డింది. తక్షణం బకాయిలు చెల్లించాలని ఆర్మీని ఆదేశించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోనందుకు కేంద్రాన్ని మందలించడంతో పాటు రూ.2లక్షల జరిమానా విధించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. పదవీ విరమణ చేసిన అధికారుల పెన్షన్ చెల్లింపులో కేంద్రం విఫలమైందన్న సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14 వరకు సమస్యను పరిష్కరించాలని కేంద్రానికి గడువు ఇచ్చింది. లేకపోతే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందంటూ కేంద్రానికి హెచ్చరికలు చేసింది. పెన్షన్ చెల్లింపులో ఇంకా ఎన్నాళ్లు జాప్యం జరుగుతుందంటూ ప్రశ్నించింది. 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోందని.. ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలిస్తామని స్పష్టం చేసింది. రూ.2లక్షల మొత్తాన్ని ఆర్మీ సంక్షేమ నిధిలో జమచేస్తామని చెప్పింది. అయితే, కేంద్రం తరఫున విచారణకు హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టి వాదనలు వినిపించారు. తాను క్షమాపణలు మాత్రమే చెప్పగలమని.. తమకు మరో అవకాశం ఇవ్వాలన్నారు. మూడు నెలల పాటు అవకాశం ఇస్తే పెన్షన్ విషయంలో నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనాన్ని కోరారు. ఇందులో సమస్యలున్నాయని.. వాటిని పరిశీలించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని.. మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మొదట గడువు ఇచ్చేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు తెలిపింది. కేసు విచారణను ఈ ఏడాది నవంబర్ 25 నాటికి వాయిదా వేసింది.

## కేరళకు తమిళనాడు ఆపన్న హస్తం..



**చెన్నై:** కేరళ లోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి విలయం సంభవించి అనేక మంది సజీవసమాధి కావడం, పదుల సంఖ్యలో గాయపడటంపై తమిళనాడు సర్కార్ కేరళకు ఆపన్న హస్తం అందించింది. అగ్నిమాపక, సహాయక సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది, ఎస్‌డీఆర్ఎఫ్‌తో కూడిన మూడు టీమ్‌లను కేరళకు పంపాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. రెస్క్యూ పనుల పర్యవేక్షణ కోసం ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు జి.సమీరన్, జానీ టామ్ వర్ఘేసేలను తక్షణం కేరళ బయలుదేరి వెళ్లాల్సిందిగా ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆదేశించారు. సహాయక చర్యల కోసం సీఎం సహాయక నిధి నుంచి రూ.5 కోట్ల రూపాయలను కేరళకు అందించనున్నట్టు కూడా స్టాలిన్ ప్రకటించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో స్టాలిన్ ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి వీలైనంత సహాయాన్ని అందించగలమని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఇద్దరు ఐఏఎస్ అధికారులను వయనాడ్ వెళ్లాల్సిందిగా సీఎం ఆదేశించినట్టు సీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 20 మంది అగ్నిమాపక సిబ్బంది, 20 మందితో కూడిన ఎస్‌డీఆర్ఎఫ్ టీమ్, పది మంది డాక్టర్లు, నర్సులు, సపోర్ట్ స్టాఫ్‌ను తక్షణమే కేరళ వెళ్లాల్సిందింగా సీఎం ఆదేశించినట్టు తెలిపింది.

## బయోలాజికల్ వ్యాక్సిన్‌కు ప్రీ క్వాలిఫికేషన్ హొదా




హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బయోలాజికల్-ఈ లిమిటెడ్ నోవెల్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ టైప్ 2 కి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రీ-క్వాలిఫికేషన్ ఇచ్చింది. ఈ విషయాన్ని కంపెనీ మంగళవారం వెల్లడించింది. నోటి ద్వారా వేసే వ్యాక్సిన్ పోలియో వైరస్ వ్యాప్తిని ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని కంపెనీ పేర్కొంది. పోలియోపై పోరాటంలో కీలకమైందని.. వ్యాక్సిన్ పోలియో వైరస్ టైప్-2 వ్యాప్తి ముప్పును విజయవంతంగా ఎదుర్కొంటుందని తెలిపింది. వ్యాక్సిన్ మెరుగైన జన్యు స్థిరత్వాన్ని కలిగి ఉందని.. సబిన్ పోలియో వైరస్ టైప్-2 వ్యాక్సిన్‌తో పోలిస్తే కొత్తగా వ్యాప్తి చెందే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెప్పింది. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల స్పందిస్తూ పోలియో నిర్మూలనకు ప్రపంచవ్యాప్త ప్రయత్నంలో భాగమైనందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రీ క్వాలిఫికేషన్.. పోలియో నిర్మూలనలో తమ ప్రయత్నంలో కీలకమైన మైలురాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీటీ బయోఫార్మాకు, గేట్స్ ఫౌండేషన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై పోలియో వినాశకరమైన ప్రభావాలతో ఏ ఒక్క పిల్లవాడు ప్రభావితం కాదని హామీ ఇస్తున్నామన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది పిల్లలు, కుటుంబాలకు ఆశాదీపంగా మారుతుందని.. పోలియో వ్యాప్తి చెందుతున్న ప్రాంతాల్లో బిలియన్ డోసుల వ్యాక్సిన్‌ను అందించడం ద్వారా పోలియో రహిత ప్రపంచం కలను సాకారం చేయడంలో చాలా కీలమన్నారు. ఇండోనేషియాలోని పీటీ బయోఫార్మా సహకారంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రీ క్వాలిఫికేషన్ పొందిన తయారీదారుగా నిలిచింది. పీటీ బయోఫార్మా నుంచి పీటీబీ సాంకేతికను పొందగా.. 500 మిలియన్ల కంటే ఎక్కువ మోతాదులను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నది. వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసేందుకు కంపెనీకి భారత డ్రగ్ నియంత్రణ సంస్థల నుంచి ఆమోదం సైతం పొందింది.

## అవును మేం చక్రవ్యూహం నిర్మించాం



బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు హాని తలపెట్టేలా చక్రవ్యూహాన్ని నిర్మించిందని, ఆ చక్రవ్యూహాన్ని తాము ఛేదిస్తామని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కౌంటర్ ఇచ్చారు. అవును రాహుల్‌గాంధీ చెప్పినట్లుగానే తాము చక్రవ్యూహం నిర్మించామని ఆయన అన్నారు. అయితే రాహుల్ ఆరోపించినట్లుగా తమది ప్రజలకు హానిచేసే చక్రవ్యూహం కాదని, కాంగ్రెస్ పార్టీ అవినీతి, కుంభకోణాలను కట్టడిచేసే చక్రవ్యూహమని చెప్పారు. తాము అవినీతిని ఏ మాత్రం సహించబోమని మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. రాహుల్‌గాంధీ, ఆయన తల్లి సోనియాగాంధీ 10 ఏళ్లు రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నడిపించారని, అప్పుడు కులగణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు లేని కులగణన ప్రస్తావన ఇప్పుడు ఎందుకని, ఇదంతా ఒక డ్రామా అని జోషి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా చేసిన అవినీతిని, కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి రాహుల్ గాంధీ డ్రామాలు ఆడుతున్నారని కేంద్ర మంత్రి ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చలో భాగం గా రాహుల్‌గాంధీ సోమవారం లోక్‌సభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. అంబానీ, అదానీ లాంటి పెట్టుబడిదారులను.. ఈడీ, సీబీఐ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను.. అధికార పీఠం కూలకుండా ఉండేందుకు అవసరమైన మిత్రపక్ష రాజకీయ పార్టీలను.. ప్రజాస్వామ్య విరుద్ధంగా మచ్చిక చేసుకుని కేంద్రం చక్ర వ్యూహం నిర్మించిందని ఆరోపించారు. ఆ చక్రవ్యూహాన్ని తాము ఛేదించి తీరుతామని సభలో శపథం చేశారు.

## 2025-26 నాటికి ద్రవ్య లోటు కట్టడి

2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్‌లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతు న్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్‌లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net